teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 189 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 5 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘ 5


Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## టెట్ పరీక్షలకు రెండో నోటిఫికేషన్ జారీ

### ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ప్రకటన విడుదల

తెలంగాణ బ్యూరో, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడు దలైంది. పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ ను విడుదల చేసింది. ఉపాధ్యాయ అర్హత పరీక్షలను ఏడాదికి 2 సార్లు నిర్వహిస్తామని చెప్పిన ప్రభుత్వం మాట నిలబెట్టు కుంది. ఈ ఏడాది మే 20 నుంచి జూన్ 2 వరకూ

మిగతా 2 లో



## ఉద్ధృత పోరాటం చేయనున్న టీజీఎస్ఆర్టీసీ జేఏసీ

### హామీలను అమలు చేయాలని డిమాండ్

జిల్లాల్లో ఆర్టీసీ జేఏసీలు కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేత



**హైదరాబాద్, నవంబర్ 4 (తీన్మార్ న్యూస్): ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమిస్తున్న టీజీఎస్ఆర్టీసీ జేఏసీ ఇప్పుడు పోరాటాన్ని మరింత ఉధృతం చేసింది. తమ ఉద్యమాన్ని మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలను సమర్పించనున్నది. జిల్లాస్థాయిలో ఆర్టీసీ జేఏసీలు కలెక్టర్లకు వినతిపత్రం అందజేయనుండగా.. హైదరాబాద్‌లో రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ థామస్‌రెడ్డి తదితరులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, యూనియన్లను పునరుద్ధరించాలని, 2021 వేతన సవరణ అమలు తదితర హామీలను నెరవేర్చాలని జేఏసీ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే.**

ఇప్పటికే ఈ డిమాండ్లను పలుసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండాపోవడంతో, తాజాగా వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించింది. అయినా స్పందించకపోతే తమ ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకెళ్తామని జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీని అభివృద్ధి చేయని ప్రభుత్వం.. ప్రైవేటు బస్సులను ప్రోత్సహిస్తున్నదని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా కార్మికులకు ఉద్యోగ భద్రతపై బెంగపట్టుకున్నదని తెలిపారు.



02

## హిమాయత్ సాగర్ పై హైడ్రా ఫోకస్

బఫర్ జోన్ గుర్తించేందుకు చర్యలు ముమ్మరం



02

## రైల్వే ప్రయాణికుల కష్టాలకు చెక్

అన్ని రకాల రైల్వే సేవలకు ఒకే యాప్ ప్రయాణికులకు అందుబాటులో తేనున్న ఐఆర్‌సీటీసీ

# గంటకు ₹3 కోట్ల వడ్డీ



### గత ప్రభుత్వం అప్పులు.. ప్రభుత్వం తిప్పలు

## మంత్రి సీతక్క హాట్ కామెంట్స్

**గత ప్రభుత్వం అప్పుల వల్ల గంటకు మూడు కోట్లు వడ్డీ చెల్లించాల్సి వస్తుందని మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. ఎన్నో ఆర్థిక సమస్యలు ఉన్నా మా ప్రభుత్వం ఉద్యోగులకు, విద్యార్థులకు మేలు చేస్తోందన్నారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసి భవనంలో గిరిజన సంక్షేమంపై సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.**




హైదరాబాద్, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): అదేవిధంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థుల కోసం హెల్త్ మానిటరింగ్ యాప్‌ను ప్రారంభించారు. ఉన్నత విద్యా సంస్థల్లో సీట్లు సంపాదించిన పలువురు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు బహుకరించారు.

**విద్యార్థులను సొంత పిల్లల్లాగా చూసుకోవాలి**

అనంతరం సమావేశంలో సీతక్క మాట్లాడుతూ తాను ఏ శాఖలో ఉన్నా మనసు గిరిజన సంక్షేమం మీద ఉంటుందని అన్నారు. నా ప్రాణం ఆదివాసీ, గిరిజనులు, చెంచుల గురించి కొట్టుకుంటుందన్నారు. వారి సమస్యలను తెలుసుకునేందుకు

మిగతా 2 లో




## కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ స్టార్ట్

వందరోజుల్లో 6 గ్యారెంటీలు అమలన్నారు..?

365 రోజులకు 30 రోజులే ఉన్నా హామీలు అమలు కాలే

ప్రభుత్వం పై మండిపడ్డ మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): ఎన్నికల సమయంలో సాధ్యం కాని హామీలిచ్చి ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయి-ంపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. వందరోజుల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 365 రోజులకు 30 రోజులే మిగిలి ఉన్నా ఇంకా హామీలు అమలు

మిగతా 2 లో



## ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీకి చర్యలు

ప్రత్యేక అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉమ్మడి జిల్లాకో ఐఏఎస్ ను ప్రత్యేక అధికారిగా నియమించింది. రైతులకు

మిగతా 2 లో



## మూసీ వెంట ఈ నెల 8న రేవంత్ రెడ్డి పాదయాత్ర

### బీబీనగర్ - వలిగొండ మధ్య 6 కి.మీ నడక

హైదరాబాద్, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): మూసీ పరిస్థితిని ప్రజలకు వివరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 8న పాదయాత్ర చేయనున్నారు. వలిగొండ-బీబీనగర్ మధ్య ఆరు కిలోమీటర్ల మేర మూసీ వెంట నడుస్తూ అక్కడి కాలుష్యం పరిస్థితిని ప్రజలకు వివరించనున్నారు. మూసీ

మిగతా 2 లో



## నేడు రాష్ట్రానికి రానున్న రాహుల్ గాంధీ

### 400 వివిధ వర్గాల వారితో ఇంటరాక్ట్ కానున్న రాహుల్

హైదరాబాద్, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ నేడు హైదరాబాద్ కి వచ్చి బోయిన్ పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్ లో మేధావులతో జరిగే సమావేశంలో

మిగతా 2 లో

## మార్చిలోపు మాజీ సర్పంచ్ల పెండింగ్ బకాయిలు చెల్లిస్తాం

### సర్పంచులు ఓపిక పట్టాలని విజ్ఞప్తి.. మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**సర్పంచులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మార్చిలోపు పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. సోమవారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన ఆయన పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచుల ఆందోళనపై స్పందించారు.**



హైదరాబాద్, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికి తెలుసు. సర్పంచులు ఓపిక పట్టాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపమే నేడు సర్పంచుల ఆందోళన

మిగతా 2 లో



## ఆదాయం పెంచే మార్గాలపై దృష్టి సారించాలి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంచే మార్గాలపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సచివాలయంలో జరిగిన రిసోర్స్ మొబలైజేషన్ కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. జాయింట్ వెంచర్స్‌లో విలువైన ఆస్తులు ఉన్నాయి. ప్రైవేట్ వ్యక్తులు

మిగతా 2 లో



## ఆటో డ్రైవర్ల మహాధర్నాకు లభించిన అనుమతులు

### మహాధర్నాకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు

.. వివరాలు 2లో




02

## క్యాట్‌లో ఐఏఎస్‌ల బదిలీల సవాల్ పై విచారణ

వేర్వేరుగా కౌంటర్ దాఖలుకు క్యాట్‌ను కోరిన న్యాయవాదులు

తదుపరి విచారణ 4 వారాలకు వాయిదా

## రద్దయిన 2 వేల నోట్లపై ఆర్బీఐ కీలక ప్రకటన

### 98.04 శాతం నోట్లు బ్యాంకులకు చేరినట్లు వెల్లడి



02

# గంటకు మూడు కోట్ల వడ్డీ




**మొదటి పేజీ తరువాయి**

అచ్చంపేట వంటి ప్రాంతాలకు వెళుతూ ఉంటానని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల పదోన్నతులు కల్పించారని, బదిలీల ప్రక్రియను పూర్తి చేశారని వివరించారు. దీంతో 5 వేల మంది ఆశ్రమ పాఠశాల టీచర్లకు ప్రయోజనం జరిగిందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ఉద్యోగులు, టీచర్లు వారధులని, టీచర్లు మనసుపెట్టి పని చేయాలని సూచించారు. విద్యార్థులను సొంత పిల్లల్లాగా చూసుకోవాలని, సొంత పిల్లల్లాగానే వారిని తీర్చిదిద్దాలని తెలిపారు.

**నాది కూడా హాస్టల్ జీవితమే**

నాది కూడా హాస్టల్ జీవితమే చిన్నప్పుడు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని అన్నారు. హాస్టల్ పిల్లలంటే చులకన భావం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మనల్ని అవహేళన చేసే వారికి గుణపాఠం చెప్పేలా కసితో కష్టపడాలి.. అప్పుడే ఎదుగుతామని సూచించారు. 16 ఏళ్ల తర్వాత కాస్మొటిక్ చార్జీలను మూడు రేట్లు పెంచామన్నారు. ఏడేళ్ల తర్వాత డైట్ చార్జీలను 40 శాతం పెంచామన్నారు. గత ప్రభుత్వం విద్య వ్యవస్థకు చేసిదేం లేదని మండిపడ్డారు. హాస్టల్ల కోసం గతంలో కొనుగోలు చేసిన వస్తువులు సరిగా లేవని, నాసిరకం వస్తువుల కొనుగోలుపై విచారణ జరిపిస్తామన్నారు. హాస్టల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, చిన్న చిన్న సమస్యలు సృష్టించి బయట శక్తులు మనకు అపఖ్యాతి తెచ్చే కుట్రలు చేస్తున్నారని సూచించారు. ఐటీడీఏ పనితనాన్ని మెరుగు పరచాలన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం రూ. 17 వేల కోట్లు కేటాయించారని, సమగ్రంగా బడ్జెట్‌ను వినియోగించుకోవాలన్నారు. ఐటీడీఏ పీవోలు చాలా పవర్ఫుల్ అని, ఆ ప్రాంతాల పరిపాలకులు మీరేనని అన్నారు. విస్తృతంగా పర్యటిస్తేనే ప్రజల సమస్యలు తెలుస్తాయన్నారు. ఉపాధి అవకాశాల కోసం మన ప్రాంతాన్ని దాటి వెళ్లేలా తీర్చిదిద్దాలని, ఉన్న ఊరిలోనే ఉపాధి రావాలంటే కష్టమన్నారు.

## మార్చిలోపు మాజీ సర్పంచ్ల పెండింగ్ బకాయిలు చెల్లిస్తాం

**మొదటి పేజీ తరువాయి**

అని, సర్పంచుల ఆత్మహత్యలకు కారణం అయిన వారనే నేడు మద్దతుగా ధర్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మాదిరి బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో సర్పంచుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయ పార్టీల ఉచ్చులో సర్పంచులు పడొద్దన్నారు.

## నేడు రాష్ట్రానికి రానున్న రాహుల్ గాంధీ

**మొదటి పేజీ తరువాయి**

పాల్గొంటారు. దాదాపు 400 మంది వివిధ వర్గాల వారితో ఇంటరాక్ట్ అవుతారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణలో కులగణన ఈ నెల 6 నుంచి ప్రారంభమవుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వివిధ వర్గాలతో ఇంటరాక్ట్ అయ్యేందుకు రాహుల్ రాష్ట్రానికి వస్తున్నారు. కులగణన వాస్తవ పరిస్థితులపై మేధావులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నేతలతో భేటీ అవుతారు. ట్రాన్స్ జెండర్లు, మహిళలతోనూ ముచ్చటిస్తారు. కులగణన ఎలా చేయాలనే అంశాలపై వారితో చర్చిస్తారు. సాయంత్రం 4.45 గంటలకు ఆయన ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుటారు. అక్కడి నుంచి సాయంత్రం 5 గంటలకు బోయిన్ పల్లి బయల్దేరుతారు. 5.20 గంటలకు అక్కడికి చేరుకొని 5.30 గంటల నుంచి 6.30 వరకు రాష్ట్రంలో అమలు చేయనున్న కుల గణనపై వివిధ వర్గాల, వివిధ రంగాల వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. 7.10 లకు బేగంపేటకు చేరుకొని ఢిల్లీకి బయల్దేరి వెళ్తారు.

## క్యాట్‌లో ఐఏఎస్‌ల బదిలీల సవాల్ పై విచారణ

న్యూ ఢిల్లీ, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలంగాణలో పనిచేస్తున్న ఐఏఎస్ ల బదిలీలను సవాల్ చేస్తూ క్యాట్‌లో దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం విచారించారు. డీవోపీటీ (డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్) కౌంటర్ దాఖలు చేయలేదు. అయితే 7 గురు ఐఏఎస్ లకు వేర్వేరుగా కౌంటర్ దాఖలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఐఏఎస్ ల తరుపు న్యాయవాదులు క్యాట్‌ను కోరారు. తదుపరి విచారణ 4 వారాలకు వాయిదా వేశారు. వచ్చే విచారణకు 7 గురు ఐఏ స్ లను ఏపీకి కేటాయింపుపై విడిగా కౌంటర్లు ఫైల్ దాఖలు చేయాలని డీవోపీటీ ను క్యాట్ ఆదేశించింది. డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేసిన ఐఏఎస్ అధికారులకు కేంద్ర పరిపాలన ట్రిబ్యూనల్ (క్యాట్) బిగ్ షాకిచ్చింది. డీవోపీటీ ఆదేశాలు రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్‌లు దాఖలు చేసిన పిటిషన్లు క్యాట్ తోసిపుచ్చింది. డీవోపీటీ ఆదేశాలను పాటించాల్సిందేనని ఐఏఎస్‌లకు తేల్చి చెప్పింది. డీవోపీటీ ఆదేశాలకనుగుణంగా ఏ స్టేట్ కేడర్ అధికారులు అక్కడి రిపోర్ట్ చేయాలని క్యాట్ ఆదేశించింది. ఐఏఎస్ అధికారుల పిటిషన్‌పై విచారణ సందర్భంగా క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని లేదా అని ఐఏఎస్ అధికారులను క్యాట్ ప్రశ్నించింది. బోర్డర్‌లో సమస్యలు వస్తే వెళ్తారా ఇంట్లో కూర్చొని సేవ చేస్తాం అంటే ఎలా అంటూ క్యాట్ నిలదీసింది. డీవోపీటీ వన్ మ్యాన్ కమిటీని వేసినప్పుడు ఎందుకు స్పందించలేదు. కోర్టు ధిక్కరణ పిటిషన్ ఎందుకు దాఖలు చేయలేదని ఐఏఎస్‌లను క్వశ్చన్ చేసింది. ఐఏఎస్‌ల కేడర్ కేటాయింపుపై నిర్ణయం తీసుకునే అధికారం డీవోపీటీకి ఉందని ఈ సందర్భంగా క్యాట్ గుర్తు చేసింది. ఇరువర్గాల వాదనల అనంతరం డీవోపీటీ ఆదేశాలపై స్టే విధించేందుకు నిరాకరించిన క్యాట్ ఎక్కడ కేడర్ అధికారులు అక్కడికి వెళ్లాల్సిందేనని తీర్పు వెలువరించింది.

## రద్దయిన 2 వేల నోట్లపై ఆర్బీఐ కీలక ప్రకటన

తెలంగాణ బ్యూరో, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): దేశ వ్యాప్తంగా రద్దైన రూ.2 వేల నోట్ల గురించి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. దేశంలో చలామణి అయిన 2 వేల రూపాయల నోట్లలో దాదాపు 98.04 శాతం నోట్లు ప్రజల నుంచి తిరిగి బ్యాంకులకు వచ్చి చేరినట్లు సోమవారం ఆర్బీఐ తెలిపింది. కేవలం రూ.6,970 కోట్ల రూపాయల విలువ కలిగిన 2 వేల రూపాయల నోట్లు మాత్రమే ప్రస్తుతం ప్రజల దగ్గర ఉన్నట్లు ఆర్బీఐ పేర్కొంది. 2023, మే 19న చలామణి నుంచి 2 వేల రూపాయల నోట్లను ఉపసంహరించినట్లు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఆర్బీఐ ఈ ప్రకటన చేసే సమయానికి, అంటే మే 19, 2023 నాటికి దేశంలో 3.56 లక్షల కోట్ల విలువైన 2 వేల రూపాయల నోట్లు చలామణిలో ఉన్నాయి. అక్టోబర్ 31, 2024 నాటికి చలామణిలో ఉన్న 2 వేల రూపాయల నోట్ల సంఖ్య రూ.6,970 కోట్లకు పడిపోయినట్లు ఆర్బీఐ వెల్లడించింది. అక్టోబర్ 7, 2023 వరకు అన్ని బ్యాంకుల బ్రాంచుల్లో 2 వేల నోట్లను డిపాజిట్ లేదా ఎక్సేంజ్ చేసుకునే సదు-పాయం ఉంది. ఆ తర్వాత నుంచి ఆర్బీఐకి చెందిన 19 ఆఫీసుల్లో 2 వేల నోట్లు మార్చుకునే అవకాశాన్ని ఆర్బీఐ కల్పించింది. బెంగళూరు, హైదరాబాద్, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగర్, చెన్నై, గౌహతి, జైపూర్, జమ్ము, కాన్పూర్, కోల్ కత్తా, లక్నో, ముంబై, నాగ్ పూర్, పాట్నా, న్యూఢిల్లీ, తిరువనంతపురం, అహ్మదాబాద్ ఆర్బీఐ ఇష్యూ ఆఫీసుల్లో 2 వేల నోట్లను డిపాజిట్ గానీ, ఎక్సేంజ్ గానీ చేసుకోవచ్చు. పోస్ట్ ఆఫీసుల్లో కూడా 2 వేల నోట్లను మార్చుకునే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ స్టార్ట్






**మొదటి పేజీ తరువాయి**

చేయలేదని, దీనికి ఢిల్లీ బాబు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్‌ను షేర్ చేశారు.

- వంద రోజుల్లో నెరవేరుతుంది ప్రతి గారంటీ" అని చెప్పిన మోసగాళ్లకు కౌంట్ డౌన్ స్టార్ట్. మూడు వందల ముప్పై రోజులు ముగిసింది, ఏడాది నిండడానికి 35 రోజులే మిగిలింది.
- ఏడాదికి 35 రోజులు మాత్రమే మిగిలింది - 2 లక్షల జాబ్‌లు ఎక్కడ అంటున్నారు నిరుద్యోగులు.
- ఏడాదికి 35 రోజులే మిగిలింది - ఎకరాకు రూ.15000 రైతు భరోసా ఏమైంది అంటున్నారు రైతన్నలు.
- ఏడాదికి 35 రోజులే మిగిలింది - పెంచిన రూ.4,000 పెన్షన్ ఎక్కడంటున్నారు అవ్వ తాతలు
- ఏడాదికి 35 రోజులే మిగిలింది-నెల నెల ఇస్తామన్న రూ.2500 ఎక్కడబోయాయి అంటున్నారు అడబిడ్డలు
- ఏడాదికి 35 రోజులే మిగిలింది-పెంచి ఇస్తామన్న రూ.6,000 పెన్షన్ ఎక్కడని నిలదీస్తున్నారు దివ్యంగా అన్నలు,అక్కలు
- ఏడాదికి 35 రోజులే మిగిలింది-ఉద్యోగులు మా పీఆర్సీ ఎక్కడ, మా డీఏలు ఎక్కడని సమ్మెలకు సై అంటున్నారు.
- ఏడాదికి 35 రోజులే మిగిలింది - కౌలు రైతులు రూ.15000 ఎక్కడ, రైతు కూలీలు రూ.12000 ఎక్కడ అంటున్నారు.
- ఏడాదికి 35 రోజులే మిగిలింది - తులం బంగారం ఎక్కడా అంటున్నారు మా బంగారు తల్లులు
- చెప్పిన హామీలన్నీ బూడిదలో పన్నీరయ్యే - చెప్పని మూసీలో లక్షల కోట్ల మూటలాయే
- ఏడాది కాలమంతా అటెన్షన్ డైవర్షన్ తో పబ్బం గడిపిన మూసి సర్కార్
- ఏముంది ఈ ప్రజా పాలనలో గర్వకారణం ధర్నాలు,రాస్తారోకోలు తప్ప?
- జవాబు చెప్తావా ఢిల్లీ బాబు రాహుల్ గాంధీ?' అంటూ కేటీఆర్ పోస్ట్ చేశారు.


## ఆదాయం పెంచే మార్గాలపై దృష్టి సారించాలి



**మొదటి పేజీ తరువాయి**

కోర్టుకు వెళ్లి వివాదాలు సృష్టిస్తున్నారు. ఈ అంశంపై నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ కే.రామకృష్ణారావు అధ్యక్షతన మున్సిపల్, హౌసింగ్, లా సెక్రెటరీలతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీ సమావేశమై వారంలోగా సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. కాలుష్యం సమస్య ఉన్న పరిశ్రమల నిర్వాహకులు తాము నగరం విడిచి ఔటర్ రింగ్ రోడ్డు బయటకు వెళ్తామని సబ్ కమిటీకి విజ్ఞప్తులు చేశారు. పరిశ్రమల యజమానుల విజ్ఞప్తులు పరిశీలించి వారు ఓఆర్ఆర్ బయట పరిశ్రమలు స్థాపించి ముందుకు వెళ్లేలా సహకరించండి, పరిశ్రమలను ప్రోత్సహించాలని హైదరాబాద్ నగరంలో జీరో కాలుష్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ అధికారులను సబ్ కమిటీ సభ్యులు ఆదేశించారు. మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రెగ్యులర్‌గా జరుగుతున్న ప్లాట్ల బహిరంగ వేలం ప్రక్రియపై సబ్ కమిటీ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంది. ముందుగా కొంత భాగాన్ని వేలం వేసి ప్రభుత్వ ఖజానాకు గరిష్ట ఆదాయం సమకూరేలా ముందుకు వెళ్లాలని గృహ నిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ప్లాట్ల స్థితిగతులను సబ్ కమిటీ సమీక్షించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఐదెకరాల విస్తీర్ణంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఇండస్ట్రీయల్ పార్కు నిర్మించాలని పరిశ్రమల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని య-ువతకు పెద్ద మొత్తంలో ఉద్యోగ అవకాశాలతో పాటు ఆర్థిక చేయూత లభిస్తుందని అధికారులకు వివరించారు. సబ్ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు మినిట్స్ రూపంలో నమోదు చేయాలని, మరో వారంలో జరిగే సమావేశానికి అధికారులు యాక్షన్ టేకెన్ రిపోర్టుతో సమావేశానికి హాజరు కావాల్సి ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

## టెట్ పరీక్షలకు రెండో నోటిఫికేషన్ జారీ



**మొదటి పేజీ తరువాయి**

టెట్ ఆన్లైన్ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. తాజాగా టెట్ పరీక్షలకు రెండో నోటిఫికేషన్ జారీ చేసింది. జనవరిలో పరీక్షలు నిర్వహించనుండగా లక్షలాది మంది ఈ పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్నారు. 2025 జనవరి 1 నుంచి 20వ తేదీ వరకూ ఆన్లైన్లో టెట్ పరీక్షలు జరగనున్నాయి. అభ్యర్థులు నవంబర్ 5 నుంచి 20వ తేదీ లోగా దరఖాస్తులు సమర్పించాలి. ఈ ఏడాది నిర్వహించిన టెట్ పరీక్షలకు 2.35 లక్షల మంది హాజరవ్వగా 1.09 లక్షల మంది పాసయ్యారు. కాగా స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందేందుకు టెట్ అర్హత ఉండాలని చెబుతుండటంతో వేలాది మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు కూడా పరీక్షలు రాయనున్నారు. టెట్ మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకూ 9 సార్లు పరీక్షలు నిర్వహించగా వచ్చే ఏడాది జనవరిలో 10వ సారి టెట్ పరీక్షలు జరుగనున్నాయి.

## హిమాయత్ సాగర్ పై "హైడ్రా" ఫోకస్



హైదరాబాద్, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో చెరువుల ఆక్రమణలను అరికట్టడమే లక్ష్యంగా రంగంలోకి దిగిన హైడ్రా ఇప్పుడు హిమాయత్ సాగర్ పై ఫోకస్ పెట్టింది. హిమాయత్ సాగర్ ఎఫ్టీఎల్, బఫర్ జోన్ గుర్తించేందుకు చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, సర్వే ఆఫ్ ఇండియా రికార్డుల ఆధారంగా సర్వే చేయాలని నిర్ణయించింది హైడ్రా. 2010 నుంచి 2024 వరకు హిమాయత్ సాగర్ పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. హిమాయత్ సాగర్ సర్వే పూర్తి అయిన వెంటనే ఉస్మాన్ సాగర్ పై దృష్టి పెట్టేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది హైడ్రా. రెండో విడతగా ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 549 చెరువులకు సర్వే చేపట్టనున్న హైడ్రా ఎఫ్టీఎల్, బఫర్ జోన్ గుర్తించేందుకు 411 చెరువులకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రతి చెరువుకు జియో ట్యాగింగ్ చేసేలా ప్రణాళిక సిద్ధమవుతోందని సమాచారం.

## రైల్వే ప్రయాణికుల కష్టాలకు చెక్




న్యూ ఢిల్లీ, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): భారతీయ రైల్వే వ్యవస్థ ప్రతిరోజు కొన్ని కోట్ల మంది ప్రయాణికులను తమ తమ గమ్య స్థానాలకు చేర్చుతోంది. రైళ్లలో ప్రయాణం చేయాలంటే టికెట్ బుక్ చేసుకోవాల్సిందే. టికెట్ల బుకింగ్ కోసం ప్రస్తుతం ఐఆర్‌సీటీసీని ఉపయోగిస్తున్నారు. పీఎన్ఆర్ స్టేటస్, రైలు లైవ్ స్టేటస్ తెలుసుకొనేందుకు వేర్వేరు యాప్‌లు వినియోగించాలి. ఆ కష్టాలకు చెక్ పెడుతూ ఐఆర్‌సీటీసీ ఓ కొత్త సూపర్ యాప్‌ను తీసుకొస్తోంది. ఈ యాప్ ద్వారా అన్ని రకాల రైల్వే సేవలు అందుబాటులోకి రానున్నాయి. రైల్వేశాఖకు సంబంధించి టికెట్స్ బుకింగ్, పీఎన్ఆర్ స్టేటస్, ట్రాకింగ్ స్టేటస్ కోసం రకరకాల యాప్స్‌ని ఉపయోగించడం చాలా కష్టం అవుతోంది. ఈ సమస్యను అధిగమించేందుకు ఇండియన్ రైల్వేస్ సరికొత్త సూపర్ యాప్‌ని తీసుకురాబోతోంది. ఇకపై ఈ యాప్‌లోనే టికెట్స్ బుకింగ్, పీఎన్ఆర్ స్టేటస్, ట్రెయిన్ ట్రాకింగ్ చేసేందుకు వీలుంటుంది. అంతేకాదు రైలు ప్రయాణంలో ఫుడ్ ఆర్డర్ చేసుకునేందుకు కూడా ఈ యాప్ ఉపయోగపడుతుందట. ఇక, ప్లాట్‌ఫారమ్ టికెట్ నుంచి జనరల్ టికెట్ వరకు ఆన్‌లైన్ మోడ్‌లో కొనుగోలు చేసే వీలుంటుంది. డిసెంబర్ చివరి నాటి ఈ సూపర్ యాప్ అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్ యాప్‌ను 10 కోట్ల మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకొని వినియోగిస్తున్నారు. ప్రస్తుతానికి ఇదే అత్యంత ప్రజాదరణ పొందిన రైల్వే యాప్‌గా నిలిచింది. రైల్ మదద్, యూటీఎస్, సటార్క్, టీఎమ్‌సీ-నిరీక్షన్, ఐఆర్‌సీటీసీ ఎయిర్, పోర్టరీడ్ వంటి యాప్‌లు కూడా రైల్వే సేవలను ప్రజలకు అందిస్తున్నాయి. వీటన్నింటిలోనూ ఉన్న సేవలను ఓకే సూపర్ యాప్ ద్వారా అందించేందుకు రైల్వే సిద్ధమవుతోంది.

## ఆటో డ్రైవర్ల మహాధర్నాకు లభించిన అనుమతులు

హైదరాబాద్, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో ఈ నెల 5న ఆటో డ్రైవర్ల మహాధర్నాకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ మహాధర్నాకు పోలీసులు అనుమతి లభించింది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ సెంట్రల్ జోన్ కమిషనర్ అనుమతి ఇచ్చారు. ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్‌లో రేపు ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు కార్యక్రమం చేసుకోవచ్చని, అందులో 200 మంది కంటే ఎక్కువగా మెంబర్స్ పాల్గొనవద్దని ఆర్డర్స్ ఇచ్చారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఏమైనా డిస్టర్బ్ జరిగితే పర్మిషన్ క్యాన్సిల్ చేస్తామని నోటీసుల్లో కండిషన్ పెట్టారు. కాగా, మహాలక్ష్మి పథకం వల్ల నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకొని రూ. 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆటో డ్రైవర్లు మహాధర్నాకు పిలుపునిచ్చారు. అలాగే మహాలక్ష్మి పథకం వల్ల ఆటో డ్రైవర్లు నష్టపోయినందుకు నెలకు 15 వేల రూపాయలు ఇవ్వాలని, నగరంలో కొత్తగా 20,000 ఆటోలకు పర్మిట్లు ఇచ్చి, మీటర్ చార్జీలు కూడా పెంచాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు. ఈ మహాధర్నాకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతునిచ్చింది.

## మూసీ వెంట ఈ నెల 8న రేవంత్ రెడ్డి పాదయాత్ర

**మొదటి పేజీ తరువాయి**

పునరుజ్జీవాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇందు కోసం ఇటీవలే మంత్రులు పొంగులేటి, పొన్నం, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, హైదరాబాద్ నగర్ మేయర్ తో కూడా పలువురు ప్రజా ప్రతినిధులతో కూడిన బృందాన్నిసియోల్ పంపారు. అక్కడ సిటీ మధ్యలో ప్రవహించే నదిని ఎలా పునరుద్ధరించారో చూసి అధ్యయనం చేసి వచ్చింది. తొలి దఫాలో 21 కిలోమీటర్ల మేర మూసీ నదిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అనంతగిరి కొండల్లో పుట్టిన మూసీ నది హైదరాబాద్లోని మురికి నీరు, ఫ్యాక్టరీల వ్యర్థాలను కలుపుకొని అధ్వాన స్థితిలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోకి ప్రవేశిస్తుంది. కాలుష్యంతో కూడిన ఆ నీటి కారణంగా పరీవాహక ప్రాంతంలో పంటలు కూడా పండని దుస్థితి ఏర్పడిందని పలుమార్లు సీఎం చెప్పారు.

## ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీకి చర్యలు

**మొదటి పేజీ తరువాయి**

ఇబ్బంది తలెత్తకుండా అన్ని జిల్లాల్లో కొనుగోళ్లు చేపట్టాలని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు.

**ప్రత్యేకాధికారులు :**

- ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రంభీం అసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు కృష్ణ ఆదిత్య.
- కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఆర్వీ కర్ణన్.
- నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేటకు అనితా రామచంద్రన్.
- నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు డా.ఏ.శరత్.
- రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలకు డి.దివ్య.
- మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్ మరియు నాగర్‌కర్నూల్ జిల్లాలకు రవి.
- వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు టి.వినయ కృష్ణ రెడ్డి.
- మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు హరిచందన దాసరి.
- ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు కె.సురేంద్ర మోహన్.

# ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రంలో పొరపాట్లు లేకుండా చూడాలి

**– ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి**



ఆత్మకూరు, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల ఆరవ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగనన సర్వే జరుపుతున్న దృష్ట్యా మక్తల్ నియోజకవర్గం లో వాస్తవానికి కురుమ కులస్తులు ఆత్మకూరు మండలంలో మాదాసి కురుమ అని ఎస్సీ సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. ఇట్టి విషయంలో వాస్తవానికి ఉత్తర దక్షిణ తెలంగాణలో మాదాసి కురువలు లేరు కనుక ప్రభుత్వం స్పందించి తగు విచారణ చేసి ఆరు తారీకు నుండి జరిగే కుల గణన సర్వేలో నిజమైన ఎస్సీలను గుర్తించి ఎస్సీ సర్టిఫికెట్లు ఇచ్చి నిజమైన ఎస్సీలకు న్యాయం చేయాలని ఆత్మకూర్ మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎం ఎస్ పి వనపర్తి జిల్లా అధ్యక్షులు అజ్జప్ప లక్ష్మణ్, ఆత్మకూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దండు శ్రీనివాసు లు, మండల ఉపాధ్యక్షులు కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుముల సోంబాబు, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మాసన్న,బాబు జగ్జీవన్ రావు కమిటీ అధ్యక్షులు టి జానకి రాములు, అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు ఎనుముల కిషోర్, ఎంఆర్పిఎస్ నాయకులు బోరెల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# డెక్కన్ సిమెంట్ సౌజన్యంతో అంజన్న ఆలయ ఫ్లోరింగ్ పనులు ప్రారంభం



పాలకవీడు, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, పాలకీడు మండలం, భవానిపురం, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగార యాజమాన్య%శీ% వారి సౌజన్యంతో సోమవారం రోజున వైస్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాస్ రాజు మరియు సిజియం ఎస్.నాగ మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో మండలంలోని కొత్త తండ గ్రామంలో ప్రజల సౌకర్యార్థం శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం నందు ఫ్లోరింగ్ తదితర పనులను సుమారు 5 లక్షల వ్యయం తో ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, మహిళా కాంగ్రెస్ జ్యోతి, బి.సి. సెల్ నాగయ్య, యూత్ కాంగ్రెస్ లీడర్ శ్రీకాంత్, ఐ. టీ. సెల్ శేషు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాస రావ్, సివిల్ ఇంజనీర్ శ్రీనాథ్ మరియు ఉమ, మల్లేష్, కొత్త తండ నాయకులు సక్రు, హనుమ, మక్త కృష్ణా,రాము,రవి జాను ( మాజీ వార్డు మెంబర్), గ్రామ ప్రజలు విచ్చేసి డెక్కన్ సిమెంట్స్ వారికి తమ కృతజ్ఞతలు తెలియ చేసారు.

# మద్దతు ధరతో ప్రతీ గింజను కొంటాం

**– రైతులు తక్కువ ధరకు అమ్ముకోవద్దు**

**– మదనాపురం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రశాంత్**



దేవరకద్ర, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రతీ గింజను మద్దతు ధర చెల్లించి కొంటామని మదనాపురం మార్కెట్ యాడ్ చైర్మన్ ప్రశాంత్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం దంతనూరు గ్రామంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. అలాగే, సన్న వడ్లకు క్వింటాలుకు ఐదు వందల రూపాయల చొప్పున బోనస్ చెల్లిస్తామన్నారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది చేసేది లేదని స్పష్టం చేశారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం వడ్ల కటింగ్‌ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరిపడా గన్నీబ్యాగులు సిద్ధంగా ఉన్నాయన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వెంటనే రవాణా చేసేలా తాము ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఇది కాంగ్రెస్ హామీ అని, రైతులు ఎవరూ కూడా తక్కువ ధరకు అమ్ముకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి (గొల్ల బాబు), మదనాపురం మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ పావని(రాధా),మార్కెట్ డైరెక్టర్ విజయ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ, ప్రధాన కార్యదర్శి జగదీష్, మాజీ ఎంపీపీ మహాదేవుగౌడ్, మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, దంతనూరు గ్రామ అధ్యక్షుడు వెంకటన్న, రాములు, గుడ్డిల రాములు, రాజవర్ధన్ రెడ్డి, నాగరాజు గౌడ్, మన్యం సాగర్, అనిల్, రాజేష్, గొల్ల నర్సింహ, రామాచారి, అరుణ్ చందు, మండలం కాంగ్రెస్ నాయకులు సత్యశిలా రెడ్డి, హనుమాన్ రావు, ఆవుల రాఘవేందర్, రవీందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,వడ్డే బాలస్వామి, దంతనూరు హమాలీ సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపార రంగంలో రాణించాలి

**– మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు మోతిలాల్**



నేరేడుచర్ల, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): అన్ని రంగాలలో సగం భాగస్వామ్యం కోరుకునే మహిళలు వ్యాపార రంగంలో కూడా రాణించాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్ లు కోరారు. నేరేడుచర్లలో మాలోతు రోజా ఆధ్వర్యంలో స్థానిక రామాపురం రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన అంబికా టైలరింగ్ అండ్ రెడీమేడ్ గార్మెంట్స్ ను ఎస్సై రవీందర్ నాయక్ తో కలసి ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. మారుతున్న ఫ్యాషన్కు అనుగుణంగా టైలరింగ్, ఎంబ్రాయిడరీ, కంప్యూటర్ డిజైన్లు మహిళలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, వ్యాపారాన్ని పెంపొందించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్బిఐ జాన్పహాడ్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, నగేష్, రమావత్ నర్రి నాయక్, కిషన్, భరత్, నాని, సందీప్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వేదికగా సమస్యలు పరిష్కారం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల వినతులను స్వీకరించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదికగా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. గత వారం సమర్పించిన దరఖాస్తులలో ఎక్కువ మొత్తం పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని పరిష్కరించుటకు వీలుగాని దరఖాస్తులను దరఖాస్తుదారునికి అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. గ్రీవెన్స్ దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణికి మొత్తం దరఖాస్తులు 87 రాగా అందులో ఎక్కువగా రెవెన్యూ సమస్యలపై 34, కలెక్టరేట్ సంబంధించిన సమస్యలపై 10, డిఆర్డిఓ 8, జి డబ్ల్యూ ఎంసి 9 దరఖాస్తులు రాగా మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని వాటిని వారం వ్యవధిలో పూర్తి చేయాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ (ఇన్చార్జ్ అడిషనల్ కలెక్టర్) వరంగల్ విజయలక్ష్మి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి సంబంధిత జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది

**– నేటికీ ప్రారంభంకాని వరి కొనుగోలు ధాన్యం కేంద్రాలు**

**– బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి డిమాండ్**



ఆత్మకూర్, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలకేంద్రంలోని ప్రభుత్వ అథిగృహంలో ఆత్మకూరు మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య వైఖరిపై మాట్లాడుతూ ఆత్మకూరు, అమరచింత మండల కేంద్రాలలో వరి కొనుగోలుకేంద్రాలు ఎందుకు ప్రారంబించలేదు, ఆత్మకూరు మునిసిపాలిటీలో రోడ్ మధ్యలో ఏర్పాటు చేసినటువంటి విద్యుత్ దీపాలను ఎందుకు ప్రాంభించలేదు. ఆత్మకూరు పట్టణాన్ని ఎందుకు రెవిన్యూ డివిజన్చేయలేదు. ఆత్మకూరు చెరువును మినీ ట్యాంకుబండ్ గా తీర్చిదిద్దుతా అని చెప్పి ఎందుకు ఆ ఊసే ఎత్తట్లేదు. వంద పడకల దవాఖానా ఏమైంది, బస్టాండ్ పునర్నిర్మాణ మేమైంది రోడ్ మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంబాలు మీ కార్యకర్తల ఫ్లెక్సీలు పెట్టడానికే పనికి వస్తున్నాయా ఫ్లెక్సీల మీద ఉన్న ద్యాస, మీరు ఇచ్చిన 6 గ్యారంటీలు, 6 హామీల మీద ఎందుకు లేదు రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చెయయట్లేదు వరి మద్దతు ధర 500/- ఏమైంది అని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యుల్ని సూటిగా ప్రశ్నించారు. రైతుల జీవితాలతో అడుకుంటే రాబోయే రోజులల్లో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇట్టికార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్,బిజెపి వనపర్తి జిల్లా దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెల్లి రాము,తమ్మలి విజయ్, అనిలుగౌడ్ బాలకృష్ణ ఆంజనేయులు ముదిరాజ్ , సురేష్ ఆనంద్ సమ్మద్ ,కోస్గి నాగేశ్వర్ రెడ్డి బాలకిష్టాపూర్ మాసన్న సుభాష్ నాయక్ ,సద్దలివెంకట్రాములు,తది తరులు పాల్గొన్నారు.

# యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్**




హనుమకొండ, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగ యువతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇచ్చిన హామీలు అమలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ డిమాండ్ చేశారు.

హనుమకొండ, రాంనగర్ సుందరయ్య భవన్ లో జరిగిన డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశం లో రమేష్ పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన పాలకులు అధికారంలోకి రావడంతోనే ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని, ఎన్నికల అప్పుడే యువత గురించి మాట్లాడే పాలకులు ఎన్నికల తర్వాత ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఓట్ల కోసమే యువతను వాడుకుంటున్నారని, కేంద్రం, రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఉద్యోగాలు ఇచ్చేంతవరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బిజెపి ప్రభుత్వం ఉన్న ఉద్యోగాల తొలగిస్తుందని, ఇప్పటికీ రైల్వేలో కొత్తగా రిక్రూట్మెంట్ చేసిన దాఖలా లేవని, ప్రైవేటు కార్పొరేషన్ సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ సంస్థలను విస్మరిస్తుంది. యువత వర్గాల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై యువత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి, సహాయ కార్యదర్శి ఓ. చిరంజీవి, నాయకులు జంపాల రమేష్, జె.కుమార్, అశోక్, సంతోష్, బాబు, రాజేందర్, సతీష్, రాజు, నవీన్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల అరెస్ట్ అప్రజాస్వామికం

**– రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి**

**– అధికారం రాగానే ఇచ్చిన మాట మర్చిపోయిన రేవంత్ రెడ్డి**

**– కామని శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు**



చిన్నకోడూర్, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి మాజీ సర్పంచులకు ఇచ్చిన మాటను మర్చిపోయి వారు చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లును ఇవ్వకుండా జాప్యం చేయడమే కాకుండా అడుగుదామని వస్తే అక్రమంగా అరెస్టు చేయించడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మండిపడ్డారు. సోమవారం నాడు చిన్నకోడూరులో ప్రెస్ నోట్ విడుదల చేసి వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రగల్బాలు పలికిన రేవంత్ రెడ్డి శుద్ధిని శుద్ధ పూసని అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడని సర్పంచ్ల కాలంలో లక్షల రూపాయలు అప్పులు తీసుకొచ్చి గ్రామాలలో అభివృద్ధి పనులు చేస్తే ఇంతవరకు కూడా పెండింగ్ బిల్లులను విడుదల చేయకపోవడం సరైనది కాదని మిత్తికి మిత్తి కట్టాల్సిన పరిస్థితి సర్పంచులకు దాపరించిందని ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి గోడు విన్నవించుకుందామంటే పోలీసుల చేత ఎక్కడికక్కడ అరెస్టు చేయడం సరైనది కాదని పెండింగ్లో ఉన్న డబ్బులను వెంటనే విడుదల చేయాలని లేకుంటే ప్రభుత్వానికి మనుగడ ఉండదని వారు హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, సొసైటీ చెర్మెన్ ములకల కనకరాజు, నాయకులు కొండం రవీందర్ రెడ్డి, పంపరి కనకయ్య, రాజశేఖర్ రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేటర్లు పొరపాట్లు లేకుండా గణన చేయాలి





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియ ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా గణన చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి (సిపిఓ) బాబూరావు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహణకు నియమించిన భూపాలపల్లి, కాటారం డివిజన్ల ఎన్యూమరేటర్లుకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, సిపిఓ సర్వే పై పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 6వ తేదీ జిల్లాలో సర్వే ప్రారంభం అవుతుందని తెలిపారు. సర్వే విధులు కేటాయించిన ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. సర్వే నిర్వహణలో ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారం సేకరణ చేయాలని పేర్కొన్నారు. సర్వేలో 10 మంది ఎన్యూమరేటర్లకు పర్యవేక్షణకు ఒక సూపర్ వైజర్ ను నియమించడం జరిగిందని అన్నారు. సర్వే నిర్వహణలో మండల నోడల్ అధికారి, కోర్ టీము, జిల్లా నోడల్ అధికారిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. 150 కుటుంబాలను ఒక బ్లాకుగా కేటాయించామని, తదుపరి కుటుంబాలకు బై నంబర్ తో గణన చేయాలని తెలిపారు. సర్వే జరిగిన ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని తెలిపారు. డేటా ఎంట్రీ పూర్తి చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించామని పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## చెరువులో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



పెబ్బేరు, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): చెరువులో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన విషాకర సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..పెబ్బేరు పట్టణానికి చెందిన మత్స్యకారుడు మోడమోని రాజు సోమవారం పట్టణ సమీపంలో ఉన్న మహబూబ్ పాల్ చెరువులో కావలికారుగా ఉండేవాడు. మధ్యాహ్నం అన్నం తిని చెరువు దగ్గరకు వెళ్ళాడు.చేపలు పట్టడానికి దిగాడు. వల వేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాళ్లకు వల చుట్టుకోవడంతో నీటిలో మునిగి చనిపోయాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.రాజు మృతితో పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



జనగామ జిల్లా, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కొరకు భూసేకరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో జిల్లా కలెక్టర్ జాఫర్గడ్ మండలంలో కోనాయచలం గ్రామం వద్ద ఇంటిగ్రేట్ స్కూల్ నిర్మాణం కొరకు ప్రభుత్వభూమిని సోమవారం కలెక్టర్ ఆర్డిఓ డిఎస్ వెంకన్నతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనువుగా ఉ న్న స్థలాన్ని పరిశీలిస్తూ ఇట్టి స్థలంపై ఎటువంటి అభ్యంతరాలు ఉ ండకూడదని, సర్వే నెంబర్ల వారీగా నివేదిక త్వరితగతిన అందజేయాలన్నారు.

## పొనుగోడు లో ఘనంగా అయ్యప్ప నగర సంకీర్తన కార్యక్రమం



గరిడేపల్లి, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామములోనీ శ్రీ అయ్యప్ప దీక్ష స్వాముల ఆద్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా గ్రామములో అయ్యప్ప స్వామి నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పొనుగోడు విధుల వెంట అయ్యప్ప స్వామినీ భజన చప్పట్లతో ఊరేగించారు గ్రామస్తులందరూ మంగళహారతులతో, జల బిందెలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని పాడి పంటలు సుభిక్షంగా ఉండాలనీ మానవులంతా కలిసి మెలిసి ఉండాలి సమాజ సేవ ముందుండాలి హిందూ సంప్రదాయాలు సనాతన ధర్మం గౌరవించాలి ప్రజలందరూ ఐక్యమంటే ఉండాలి పలువురు పేర్కొన్నారు.

## ఆత్మకూరులో పోటాపోటీగా ప్లెక్సీల జాతర



### వ్యాపారస్తులకు ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్న ప్లెక్సీలు

ఆత్మకూర్, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి నవంబర్ ఆరవ తేదీన అలంకరణ మహోత్సవంలో భాగంగా వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఆత్మకూర్ ఎస్బిఐ బ్యాంకు నుండి ఆత్మకూరు చెరువు కట్ట వరకు పోటాపోటీలతో ప్లెక్సీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సోమవారం ప్రయాణికులకు వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న ప్లెక్సీలు. కురుమూర్తి స్వామి జాతర కంటే ఆత్మకూరులో ప్లెక్సీల జాతర పోటా పోటీగా కొనసాగుతున్నాయి.

## శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో మహా అన్నప్రసాద కార్యక్రమం

- ముఖ్య అతిథులుగా హాజరై మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- ఆలయంలో ప్రత్యేక పూజలు





పరకాల, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం మొదటి సోమవారంను పురస్కరించుకొని పరకాల వ్యవసాయ మార్కెట్ మాజి చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు బండి సారంగపాణి ఏర్పాటుచేసిన మహా అన్న ప్రసాద కార్యక్రమమాన్ని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.మొదటగా ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరినట్లు వారు తెలిపారు. అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. అన్నప్రసాద కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆయల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మరియు పరకాల, నడికూడ మండలాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,%ఎ%మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు

### బాల బాలికల టీం ఛాంపియన్షిప్ హైదరాబాద్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆనందకై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న అండర్ 17 బాల బాలికల రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. టీం ఛాంపియన్షిప్ మరియు వ్యక్తిగత అంశాలలో జరిగిన ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు టీం ఛాంపియన్షిప్ విభాగంలో హైదరాబాద్ బాలబాలికల జట్లు అద్భుతమైన ప్రతిభను కనబరిచి టీం ఛాంపియన్లుగా నిలిచారు. ద్వితీయ స్థానంలో రంగారెడ్డి బాలబాలికల జట్లు నిలవగా బాలికల టీం ఛాంపియన్షిప్‌లో తృతీయ స్థానాన్ని ఆతిద్య ఖమ్మం జట్టు నిలువగా, బాలుర విభాగంలో టీం ఛాంపియన్షిప్ విభాగంలో నిజామాబాద్ జట్టు తృతీయ స్థానాన్ని సాధించింది. వ్యక్తిగత బాలుర సింగిల్స్ విభాగంలో హైదరాబాద్కు చెందిన జతిన్ దేవ్ ప్రథమ స్థానం సాధించగా తరుణ్ ద్వితీయ స్థానం సాధించాడు తృతీయ స్థానాన్ని రంగారెడ్డికి చెందిన అరూష్ రెడ్డి సాధించాడు. బాలికల వ్యక్తిగత సింగిల్స్ విభాగంలో హైదరాబాద్కు చెందిన శశిరిత ప్రథమ శ్రేష్టా రెడ్డి ద్వితీయ చైత్రారెడ్డి ద్వితీయ స్థానం సాధించారు సోమవారం రాత్రి జరిగిన ముగింపు సభకు ముఖ్యఅతిథిగా జిల్లా యువజన క్రీడల అధికారి ఎం పరంధామరెడ్డి విశిష్ట అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వ రాచారి పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్రస్థాయి పోటీల పరిశీలకులు మామిడి సంతోష్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్ పామర్తి శ్రీనివాస్, సుధీర్, మంజుల, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన బాల బాలికల వివరాలు,, బాలుర విభాగంలో హైదరాబాద్కు చెందిన జతిన్దేవ్,తరుణ్, దేవాన్షు సింగ్, రిషబ్ సింగ్ రంగారెడ్డికి చెందిన ఆరుష్ రెడ్డి స్టాండ్ బైలుగా కార్తీక్ తేజ రంగారెడ్డి పి జ్వలిత్ ఖమ్మం ఎంపికయ్యారు, బాలికల విభాగంలో హైదరాబాద్కు చెందిన డి సుశ్రీత సి శ్రేష్ట రెడ్డి డి చైత రారెడ్డిలు ఎంపికవగా వై అవని రెడ్డి కరీంనగర్ సంగారెడ్డికి చెందిన సిరి చందన ఎంపికౌగా స్టాండ్ బైలుగా ఖమ్మం కు చెందిన నవ్య శ్రీ, ధరణి లు ఎంపికయ్యారు.

## ప్రజావాణి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ ఎన్. వెంకటేష్ లతో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు.వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ - 17, పెన్షన్లు - 20, ఇందిరమ్మ ఇళ్ల - 3, ఉద్యోగ ఉపాధి కొరకు - 7 ఇతర శాఖలకు సంబంధించినవి - 15 మొత్తం 62 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి శాఖలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి ఈ విద్యుత్ శాఖ నాగేశ్వరరావు, డి ఎ ఓ తేజోవతి, డి డబ్లుఓ ఇంచార్జీ శిరీష, డిఎండిసి ఎస్ ఓ రాం పతి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సజావుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ



హనుమకొండ జిల్లా, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఖరీఫ్ కాలానికి సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వ్యవసాయ, డీఆర్డీఏ ఐకేపీ, పౌర సరఫరాలు, సహకార, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమావేశాన్ని నిర్వహించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎలా జరుగుతుంది, ధాన్యం కొనుగోలు కు సంబంధించి ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ పనిచేస్తుందా, గన్నీ సంచులు అందినాయా, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయా, ఇంకా ఏవైనా ఇబ్బందులు ఉ న్నాయా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు అయిన రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణ పరిస్థితులను కూడా రైతులకు ప్రతిరోజు అధికారులు తెలియజేయాలన్నారు. ఇప్పటి వరకూ జిల్లాలోని 11 రైస్ మిల్లుల యాజమాన్యంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ గురించి సంబంధించిన బ్యాంక్ గ్యారెంటీ అండర్ టేకింగ్ జరిగిందన్నారు. జిల్లాలో 101 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 156.320 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులకు ఏఈవోలు టోకెన్లు అందజేయాలన్నారు. ధాన్యం రవాణా లో ఎలాంటి ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. మిల్లుల నుండి ఏవైనా ఇబ్బందులు ఏర్పడినట్లయితే గోదాంలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్డీవో నాగ పద్మజ, డీసీఎస్వో దేవరాయి కొమరయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఉప్పునూతుల మహేందర్, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దశ దిన కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ జిల్లా నాయకులు



ములుగు, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): దశ దిన కార్యక్రమానికి ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోరిక గోవింద్ నాయక్ మరియు ములుగు మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ లు సోమవారం హాజరైయ్యారు. బండారుపల్లి గ్రామానికి చెందిన ఇండ్ల బుచ్చయ్య (రిటైర్డ్ ఈవో ) దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని కోరుకున్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇండ్ల సుజాత రాజు ఈర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలో ఖాజా పాషా సేవలు చిరస్మరణీయం



ఆత్మకూర్, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో ఎంఎన్ఓ గా విధులు నిర్వహిస్తున్న ఖాజా పాషా సోమవారం రోజు పదవి విరమణ పొందారు.ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని శ్రీ సాయి వాణి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమానికి వనపర్తి జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎన్ఓ ఖాజా పాషా చేసిన వైద్యసేవలను జిల్లా వైద్యశాఖ అధికారి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ ఎం.వి.రామన్ స్కూల్ అధినేత మొగిలి శ్రీధర్ గౌడ్ వైద్యశాఖ సిబ్బంది కొనియాడారు. అనంతరం ఆత్మకూరు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పలువురు ఆయనకు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛంతో పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



ఆత్మకూర్, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం రేచింతల గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు సైబర్ క్రైమ్ మరియు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ మస్తానయ్య,బీచుపల్లి మాట్లాడుతూ ప్రజలు అనవసరమైన లింకులను ఓపెన్ చేయవద్దని ఏటీఎం పిన్ ఓటిపి వంటి వివరాలను ఎవరికి షేర్ చేయకూడదని సైబర్ నేరలపై పలు సూచనలు సలహాలు తెలియజేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి జీవన సమృద్ధి యోజన,సుకన్య సమృద్ధి యోజన వంటి పలు కేంద్ర ప్రభుత్వ స్కీములపై అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ క్రైమ్ కు పాల్పడితే 1930 కు ఫోన్ చేయాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు బిసన్న,బాలకిష్టన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ చీఫ్ విప్



హనుమకొండ, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): హనుమకొండ పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని శ్రీ భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రోజున నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన అశ్వవాహన సేవ, శ్రీ విష్ణు సహస్ర స్తోత్ర పారాయణం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ స్వామివారి అనుగ్రహం, చల్లని దీవెనలు అందరి పై ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు సాయి ప్రసాద్ శ్రీరంగం, ప్రభాకర్ రెడ్డి, పద్మావతి, మనోహర్రావు, నాగేశ్వరరావు, అర్చకులు వాసుదేవచార్యులు, నాయకులు వెంకన్న, జానకిరాములు పాల్గొన్నారు

# శ్రీనిధి రుణాలకు భీమాతో మహిళలలకు భరోసా ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన శ్రీనిధి రుణాలకు భీమ మరియు ప్రమాద భీమా కల్పించడం ద్వారా మహిళలకు భరోసా కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని సీసీలు, ఏపీఎంలు మరియు డీపీఎం లకు శ్రీనిధి రుణాల పై ప్రభుత్వం కల్పిస్తున్న జీవిత బీమా మరియు ప్రమాద బీమాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక సంస్థల దినప కలెక్టర్ విద్యాచందనతో కలిసి పాల్గొన్నారు. ముందుగా శ్రీనిధి జోనల్ మేనేజర్ పి శ్రీనివాసరావు శ్రీనిధి రుణాలపై బీమా నమోదు చేసుకోవాలి, భీమా నమోదుకు కావలసిన పత్రాలు, భీమ అనుమతులు తదితర వివరాలను సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ శ్రీనిధి మహిళా సంఘాలకు ఇచ్చే రుణాల పై బీమా సౌకర్యాన్ని కల్పించడం ఉపయోగకరమని అన్నారు. రుణాలు తీసుకున్న మహిళలకు ఏదైనా కారణములు చేత చనిపోయినట్లయితే వారు తీసుకున్న రుణాలు ఇప్పటివరకు బ్యాంకు వారు వారి కుటుంబ సభ్యుల నుండి వసూలు చేసేవారని, దీని ద్వారా కుటుంబ సభ్యుల మీద ఆర్థిక భారం పడేదని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన భీమా పథకం ద్వారా ఆ రుణం మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. భీమా ద్వారా మహిళల కుటుంబానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుంది అన్నారు. దీనిపై అన్ని మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరు భీమాను తీసుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మహిళా సంఘాల కు కౌజు పిట్టల పెంపకం, బాతుల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం వంటి వాటిపై గ్రూపులుగా విభజించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఐటిఐ విద్యార్థుల ద్వారా కౌజు పిట్టల పెంపకానికి, తేనెటీగల పెంపకానికి అవసరమైన సామాగ్రి తయారు చేయవచ్చు అని తెలిపారు. మహిళా శక్తి యూనిట్లు బాతులు పెంపకం పై దిష్టి సారించాలని దాని ద్వారా అధిక ఆదాయం ఆర్జించవచ్చని తెలిపారు. జిల్లాలో మునగస్వాగు ద్వారా వచ్చే మునగకాయలను మహిళా సంఘాలు కొనుగోలు చేసి వాటిని హైదరాబాద్ వంటి నగరాల్లో అమ్మడం ద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చని తెలిపారు. మహిళా సంఘాలు తయారు చేసే ప్రతి వస్తువులు అమ్మకం కోసం ప్యాకింగ్ మరియు మహిళా సంఘం యొక్క లోగో ఆకర్షణీయంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఆర్ డి ఓ బి నీలయ్య, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఉషారాణి, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్సీని సందర్శించిన డిఎం అండ్ హెచ్ఓ డా. గోపాలరావు



ములుగు జిల్లా, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. గోపాలరావు వెంకటాపురం (రామప్ప) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అటు తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ మరియు సిబ్బందితో మీటింగ్ నిర్వహించి మాట్లాడుతూ, సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉండి అంకిత భావంతో సేవలను అందించాలని తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన మాతా శిశు ఆరోగ్యంలో గర్భిణీ స్త్రీల నమోదు వంద శాతం చేయాలని ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలను అయ్యేటట్టు చూడాలని, అలాగే సి. సెక్షన్ రేటును తగ్గించాలని తెలిపారు. అదేవిధంగా ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లోని రోజువారి ఓ.పి సేవలు, ఈ సంజీవని సేవలు పెరగాలని, హెల్త్ మేళా కార్యక్రమాలను రెగ్యులర్గా నిర్వహించాలని, అసంక్రమిక వ్యాధులైన హైపర్ టెన్షన్, మధుమేహ పరీక్షలను చేసి ఆశా కార్యకర్తల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసే మందులు ప్రజలకు అందించాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా వ్యాధి కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగు,చికెన్ గున్యా లాంటి వ్యాధులపై నిరంతర నిఘాట్ కార్యక్రమాలైనా ఆంటీ లార్వా మేజర్స్ ను చేయాలని, సిబ్బందికి తెలిపారు. టీబి నియంత్రణ కార్యక్రమాలలో తెమడ పరీక్షలు, కేసుల నమోదు, కేసులను ఆన్లైన్ చేయడము మొదలగు కార్యక్రమాలను నిర్వహించాలని డి ఎం ఎన్ హెచ్ ఓ గోపాల్ రావు సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం (రామప్ప) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, ఫార్మసిస్టు, ఆరోగ్య కార్యకర్తలు, ఎన్సిడి స్టాప్ నర్సు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టాలి



జనగామ జిల్లా, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి, విశ్వనాధపురం గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం కలెక్టర్ సందర్శించి కొనుగోళ్ల తీరును రిజిస్టర్ ల ద్వారా పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టి తరలించాలన్నారు. దొడ్డు రకం, సన్నరకం ధాన్యం న్ని పరిశీలించారు. తేమ శాతం వస్తేనే కొనుగోలు చేస్తున్నామని నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. సన్న రకం దొడ్డు రకం విక్రయాలను వేరువేరుగా చేపట్టాలని నిర్వాహకులకు చెప్పారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూ.లు.బోనస్ ఇస్తున్నట్లు రైతులకు కలెక్టర్ తెలియజేసారు. ట్యాబ్ ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కొనుగోలు కేంద్రాలలో కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పరిశీలించారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులను కోరారు. కలెక్టరు వెంట ఆర్డిఓ డిఎస్ వెంకన్న తాసిల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కరించాలి: కుతుబ్




ఆత్మకూరు, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీలోని ఆయా వార్డులోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం డి కుతుబ్ అన్నారు సోమవారం రోజు వనపర్తి మున్సిపల్ అధికారులకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ మొత్తం చెత్తచెదారంతో దుర్గంధంతో నిండు ఉందన్నారు కరెంట్ ఆఫీస్ నుండి పెట్రోల్ బంక్ వరకు స్తంభాలకు లైట్లు ఉన్న వెలగడం వెలగడం లేదన్నారు రెండు మరియు ఎనిమిదో పదో వార్డులో రోడ్లు మరియు డ్రైనేజీలు సరిగా లేవన్నారు కొత్త బస్టాండ్ కరెంట్ ఆఫీస్ లైబ్రరీ చిన్న మసీద్ ప్రాంతాలలో సిసి రోడ్లు లేక గుంతలయం రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి తక్షణమే మున్సిపల్ పాలకవర్గం అధికార యంత్రాంగం స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించలేని పక్షంలో ఏవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో యూసఫ్,శేఖర్, సమీర్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం



హనుమకొండ జిల్లా, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పలు సమస్యలపై వినతి పత్రాలను అందజేయగా హనుమకొండ జిల్లా ఆదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేసిన ఫిర్యాదులను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణి కార్యక్రమంలో 73 దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, సిపిఓ సత్యనారాయణరెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రెండో రాజధానిగా వరంగల్ మంత్రి పొంగులేటి

**– నగరంలో పలు అభివృద్ధి పనులు, నిర్మాణాలు పరిశీలన**

**– త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**



వరంగల్: వరంగల్ మహా నగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వరంగల్ నగరంలోని భద్రకాళి బండ్ సుందరీకరణ పనులను, భద్రకాళి చెరువు బొంది వాగు వరద నివారణ పనులను, భద్రకాళి మాడ వీధుల నిర్మాణాలను నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్యతో కలిసి మంత్రి పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి చెరువు బొందివాగు వరద నివారణకు ప్రభుత్వం రూ.158 కోట్లు మంజూరు చేసిందని, బొందివాగు నాలా, భద్రకాళి నాలా, భద్రకాళి క్యాచ్మెంట్ ఏరియాల్లో చేపట్టే వరద నివారణ అభివృద్ధి పనుల మ్యాప్‌ను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమర్థవంతంగా ఆయా పనులు నిర్వహించేందుకు మంత్రి తగు సూచనలు చేశారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడారు.

**భద్రకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి**

క్రీస్తుపూర్వం 600 ఏండ్ల కిందట నిర్మించిన భద్రకాళి అమ్మవారి దేవాలయానికి ప్రత్యేకమైన చరిత్ర ఉందని, ఉమ్మడి కరీంనగర్, ఖమ్మం, నిజాంబాద్, మెదక్ జిల్లాల నుంచి సందర్శకులు వస్తారని అన్నారు. ఈ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ పట్టణంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి రెండవ రాజధానిగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. వరంగల్ సమగ్రాభివృద్ధి చర్యల్లో భాగంగా ప్రజల అభిరుచికి అనుగుణంగా భద్రకాళి ఆలయం, మాడ వీధులను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఆలయాన్ని ఆనుకొని ఉన్న చెరువును అభివృద్ధి చేయడానికి పరిశీలన చేశామని తెలిపారు. సుమారు 380 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు పూడిక పేరుకుపోయి, లోతు తగ్గి సమాంతరంగా మారడంతో నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయిందని చెప్పారు. వెంటనే చెరువు పూడికతీతకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే వరంగల్ ప్రాంతవాసులకు ఎయిర్‌పోర్టు సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. ఓఆర్ఆర్, ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటుతోపాటు రాబోయే 30 సంవత్సరాల వరకు నగర ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు, అండర్ డ్రయినేజీ, ఎలక్ట్రిఫికేషన్ తదితర సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళోజీ నారాయణరావు కళా క్షేత్రాన్ని, పట్టణానికి సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. భద్రకాళి చెరువు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సర్వే చేయించి అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని అన్నారు. మంత్రి వెంట ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, కుడా పీఓ అజిత్ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ భీమ్‌రావు, సంతోష్ బాబు, సీతారాం, పీసీసీ సభ్యులు ఈవీ శ్రీనివాస్‌రావు, కట్ట రఘుపాల్‌రెడ్డి, రహీ మున్నిసాబేగం, ఆనంద్, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, పోతుల శ్రీమాన్ ఉన్నారు.

# ఖమ్మంలో ఉద్యోగుల 'వన' సందడి..

**– సకల ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం**

**– హాజరైన మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఎంపీ రామసహాయం, ఎమ్మెల్సీ అలుగుబెల్లి..**

**– భారీగా ఉద్యోగుల హాజరు**



ఖమ్మం: తెలంగాణ ఎంప్లాయిస్ గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్ అండ్ పెన్షనర్స్ (టీజీఈజేఏసీ) ఆధ్వర్యంలో ఖమ్మం-గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి మామిడితోటలో ఆదివారం అత్యంత కోలాహలంగా ఖమ్మం జిల్లా సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కొనసాగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా, మహబూబాబాద్ జిల్లా నుంచి పదివేల మందికి పైగా ఉద్యోగులు కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రోజంతా తోటలో ఉల్లాసంగా గడిపారు. క్రీడా, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. పసందైన వంటకాలను ఆరగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 60కి పైగా శాఖల ఉద్యోగులు, యూనియన్లు, జర్నలిస్టులతో సహా ఈ వన సమారాధనకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఉద్యోగులు సహకరిస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో 204 ఉద్యోగ సంఘాలు ఐక్యంగా పనిచేశాయి కాబట్టే రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు. వచ్చే మార్చి నాటికి ఆర్థిక లేమిని అధిగమించి, ఉద్యోగులు,రాష్ట్ర ప్రజల ముఖంలో చిరునవ్వులు చూస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధైర్యం చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న నిర్బంధాలను అధిగమించి ఈ ప్రభుత్వంలో స్వేచ్ఛాయుతంగా పనిచేస్తున్నామని ఏలూరి శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రులను ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, చైర్మెన్ మారం జగదీశ్వర్ శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మువ్వా విజరుబాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరావు, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, టీజీవో జిల్లా అధ్యక్షులు కాస్తాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, రుక్మారావు, దేవరకొండ సైదులు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే కోసం హౌస్ లిస్టింగ్ పక్కాగా చేపట్టాలి

**-మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం వద్ద తగు జాగ్రత్తలు పాటించాలి**

**-రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-మంథని లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని: ఇంటింటి సర్వే కోసం హౌస్ లిస్టింగ్ పక్కాగా చేపట్టాలని, వేరే బృందాలు సర్వే చేయాల్సి వచ్చిన ఎటువంటి ఇబ్బందులు రాకుండా మ్యాపింగ్ ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణంలోని శ్రీరామ్ నగర్ 4 వ వార్డు లో ఇంటింటి సర్వే సన్నద్ధత, వ్యవసాయ మార్కెట్ యార్డు, ఎం.సి.హెచ్ కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రి నీ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఒక ఇంటిలో రెండు కుటుంబాలు ఉంటే వేర్వేరుగా వివరాలు సేకరించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్లు, గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలని, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం ఎక్కడ నష్టపోకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు.మంథనిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, ఆయుష్మాన్ భారత్ కు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ రోగులకు అందుతున్న సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్ వివరాలను కలెక్టర్ పరిశీలించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా అవసరమైన మేర మందులను ఎప్పటికప్పుడు పంపాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. జనరల్ వార్డ్, ఎక్స్ రే రూమ్ లను కలెక్టర్ పరిశీలించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తహసిల్దార్ రాజయ్య ,మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి బేబీని మరొకరికి ఇచ్చిన ఆస్పత్రి సిబ్బంది



జగిత్యాల: జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో సిబ్బంది నిర్లక్ష్యం బయటపడింది. అప్పుడే పుట్టిన నవజాత శిశువులను తారుమారు చేశారు.ట్యాగ్‌లను చూసుకోకుండా ఒకరి బేబీని మరొకరికి ఇచ్చారు. డ్రెస్సింగ్ టవల్ తమది కాదని చెప్పినా వినిపించుకోకుండా తారుమారు చేశారని బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. సిబ్బంది నిర్లక్ష్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు జరిగిన పొరపాటును గుర్తించిన ఆసుపత్రి సిబ్బంది తర్వాత ఎవరి బేబీలను వారికి అప్పగించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మహారాష్ట్రలో గులాబీ గుడ్ బై...

ముంబై: రాజకీయాల్లో ఎవరైనా, ఎన్నైనా కలలు కనొచ్చు. కానీ అవన్నీ నిజమవుతాయా? అంటే కానే కాదన్నది కేసీఆర్ చేసిన ఓ విఫల ప్రయోగం చూస్తే అర్థమవుతుంది. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. 2014లో తెలంగాణ వచ్చింది. రెండుసార్లు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు కూడా చేసింది. అయితే రెండోసారి గెలవగానే కేసీఆర్ చాలా ఊహించుకున్నారు. దేశ రాజకీయాలను మార్చేస్తాననుకున్నారు. ఎన్డీఏ, ఇండియా కూటములు కాదు.. ఫెడరల్ ఫ్రంట్ రావాలన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్నారు. మహారాష్ట్ర, ఏపీలో పోటీకి సై అన్నారు. మధ్యప్రదేశ్, ఒడిశాలోనూ పార్టీ విస్తరించాలనుకున్నారు. నేతల్ని చేర్చుకున్నారు. ఒక్కటేమిటి ఎన్నెన్నో ఊహించుకున్నారు. ఎంతో అనుకున్నారు. ఇవన్నీ జరగాలంటే పార్టీ పేరు మార్చాలనుకున్నారు. 2022 అక్టోబర్ 5న తెలంగాణ రాష్ట్రసమితిగా ఉన్న పార్టీ పేరును భారత రాష్ట్ర సమితి గా మార్చేశారు. భారత రాష్ట్ర సమితిగా పేరు మార్పు కేసీఆర్ కు అస్సలు అచ్చి రాలేదు. ఎందుకంటే తెలంగాణతో పేగు బంధం తెంపేసుకున్నారని తెలంగాణ ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడించారు. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో అయితే గుండు సున్నా సీట్లు కట్టబెట్టారు. లెక్కలన్నీ మారిపోయాయి. రాజకీయ చాణక్యం అంటే కేసీఆర్ దే అన్న ప్రచారం గులాబీ దళంలో ఉండేది. కానీ పరిస్థితులు అన్నీ ఒకేలా ఉండవు కదా.. కథ మొత్తం మారిపోయి సొంత రాష్ట్రంలోనే పార్టీ అడ్రస్ గల్లంతు అయ్యే పరిస్థితి వచ్చింది. గెలిచిన 39 మంది ఎమ్మెల్యేల్లో 10 మంది ఇప్పటికే కాంగ్రెస్ లో చేరిపోయారు. సో ఇప్పుడు కేసీఆర్ టాపిక్ ఎందుకంటే ? తాను ఎంతగానో ఊహించుకున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం కూడా ముగిసింది. అక్కడ షెడ్యూల్ వెలువడ్డా అసలు ఉలుకూ పలుకూ లేకుండా పోయింది. ఎందుకంటే మహారాష్ట్రపై గతంలో చాలా ఆశలు పెట్టుకున్నారు. కానీ అసలైన టైంలో చేతులెత్తేశారు. బ్యాడ్ టైంలో ప్రయోగాలు ఎందుకని సైలెంట్ గా ఉన్నారా లేక, మరేమైనా జరిగిందా అన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. మరఠ్వాడ, విదర్భ ప్రాంతాలు తెలంగాణతో సరిహద్దుగా ఉన్నాయి. సో ఎలాగైనా తమ ఎఫెక్ట్ చూపొచ్చు అనుకున్నారు. సరిహద్దులోని మహారాష్ట్ర గ్రామాలను టార్గెట్ చేశారు. సభలు సమావేశాలు నిర్వహించారు. సరిహద్దు సెగ్మెంట్ల ఎమ్మెల్యేలను నాడు ఇంఛార్జ్ లుగా కూడా పెట్టారు. తెలంగాణలో అమలైన రైతుబంధు, రైతుబీమాతో అక్కడి రైతులు ఆకర్షితులైనట్లు, తమ ఊళ్లను తెలంగాణలో కలపాలని డిమాండ్లు కూడా చేసినట్లు అప్పట్లో ప్రచారాలు చేసుకున్నారు. అయితే మహారాష్ట్రలో ఎంట్రీ కోసం గతంలో చాలా పెద్ద కథే నడిచింది. మరఠ్వాడా, విదర్భ ప్రాంతాల్లో సమావేశాలను నిర్వహించారు గులాబీ బాస్. మహారాష్ట్రలో బీఆర్ఎస్ ను ఆదరిస్తే.. తెలంగాణలో అమలవుతున్న పథకాలను మహారాష్ట్ర రైతులకూ వర్తింపజేస్తామ న్నారు. జాతీయ స్థాయిలో సత్తాచాటాలని మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, బిహార్ లో కేసీఆర్ పర్యటించి అక్కడ కూడా పార్టీ శాఖలను ఏర్పాటు చేశారు. అయితే అన్నిటికంటే ఆయన మహారాష్ట్రపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. నాగపూర్, సోలాపూర్, నాందేడ్ ప్రాంతాలలో పార్టీ కార్యాలయాలు కూడా ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో ఎన్సీపీ, కాంగ్రెస్, శివసేనల నుంచి నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కేసీఆర్ తెలంగాణలో అధికారంలో ఉన్నప్పుడు వందలాది కార్ల కాన్వాయ్ తో సోలాపూర్ జిల్లాలోని పండరీపూర్ విఠలేశ్వర్ మందిరాన్ని దర్శించుకున్నారు. అలాగే ఉస్మానాబాద్ జిల్లాలోని తుల్జా భవానీ టెంపుల్ దర్శించుకున్నారు. తీర్థయాత్రలు చేశారు. బహిరంగ సభలు నిర్వహించుకున్నారు. మహారాష్ట్ర రైతుల పరిస్థితి ఇలా ఎందుకుందని ప్రశ్నించారు. తాము వస్తే కథ మారుస్తామన్నారు. కానీ అసలు టైం వచ్చే సరికి అడ్రస్ లేకుండా పోయారు. ఒకదశలో మహారాష్ట్ర నేతలు ఫోన్లు చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో వారంతా తమదారి తాము చూసుకున్నారు.

# లోన్ యాప్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త

లోన్ యాప్‌ల పేరుతో సైబర్ నేరగాళ్లు అమాయకులకు మోసాల వల వేస్తున్నారని రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి.సుధీర్ బాబు అన్నారు. ఆదివారం సైబర్ మోసాలపై అవగాహన కల్పించేందుకు ఓ వీడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. "బాధితులు ఈ యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకోవడంతో, వారి ఫోన్లపై నేరస్తులు నియంత్రణ పొందుతారు. ఎలాంటి డాక్యుమెంట్‌లు లేకుండా చిన్న మొత్తంలో రుణాలు ఇస్తారు. కానీ తర్వాత బాధితుల ఫోటోలను నగ్న చిత్రాలుగా మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేస్తారు. కేవలం రెండు వేల నుండి అయిదు వేల రూపాయల వరకు అప్పుగా ఇచ్చి, ఆ తర్వాత లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తారు. డబ్బులు ఇవ్వకుంటే బాధితుల మార్ఫిడి ఫోటోలను సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేస్తామని లేదా వాళ్ల పరిచయస్తులకి పంపుతామని బెదిరింపులకు పాల్పడుతారు. వారి బ్లాక్ మెయిల్ కు లొంగిపోయి బాధితులు వేలు, లక్షల రూపాయలు పోగొట్టుకోవడమో



లేదా అవమానంగా భావించి ఆత్మహత్యలకు పాల్పడడమో చేస్తున్నారు. లోన్ యాప్ నేరగాళ్ల బారిన పడకండి, ఒకవేళ మీరు బాధితులు అయితే వెంటనే-100 లేదా 1930 కు కాల్ చేయండి. భయం వద్దు, భరోసాగా మీకు మేమున్నాము" అని పేర్కొన్నారు.

# మెదక్‌లో ప్రేమోన్మాది ఘాతుకం

హైదరాబాద్ : తెలంగాణలోని మెదక్‌లో ఓ ప్రేమోన్మాది ఘాతుకానికి పాల్పడ్డాడు. ఈరోజు ఉదయం అందరూ చూస్తుండగానే డిగ్రీ విద్యార్థినిపై విచక్షణారహితంగా కత్తితో దాడికి తెగబడ్డాడు. ఓపెన్ డిగ్రీ పరీక్షలు రాయడానికి పట్టణంలోని ప్రభుత్వ కాలేజీకి వచ్చిన యువతిపై చేతన్ అనే యువకుడు ఒక్కసారిగా కత్తితో దాడి చేశాడు. అతని నుంచి తప్పించుకోవడంతో ఆమె గాయాలతో బయటపడింది. యువతి చేతికి తీవ్ర గాయాలు కావడం గమనించిన స్థానికులు చికిత్స కోసం వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దాంతో కుటుంబ సభ్యులు వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు




ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. నిందితుడు చేతన్ అప్పటికే అక్కడి నుంచి పరార్ అయ్యాడు. ప్రస్తుతం అతని కోసం గాలింపు చర్యలు మొదలుపెట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# మహిళలు విద్యార్థినులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా

**- షీ టీం ని సంప్రదించండి..**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్**

రాజన్న సిరిసిల్ల: జిల్లా షీ టీం సిబ్బందికి ప్రశంశ పత్రాలు రివార్డులు అందజేత మహిళల రక్షణ కొరకే జిల్లా షీ టీం. గడిచిన సంవత్సర కాలంలో షీ టీంకి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి 42 కేసులు, 54 పెట్టి కేసులు నమోదు చేసి జిల్లా మహిళలకు, విద్యార్థినుల భరోసా కల్పిస్తున్న జిల్లా షీ టీం సిబ్బందిని అభినందించి రివార్డులు, ప్రశంశ పత్రాలు అందించిన జిల్లా ఎస్పీ.జిల్లాలో మహిళల రక్షణ కొరకే షీ టీం ఉన్నదని, విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు షి టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదన్నారు.జిల్లాలో విద్యార్థినులపై వేధింపులు, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరీలను గుర్తించి 42 కేసులు నమోదు చేయడం జరిగిందని, కొంత మందిపై 52 పెట్టి కేసులు నమోదు చేస్తూ, మరికొందరికి వారి కుటుంబీకుల సమక్షంలో కోన్సిలింగ్ నిర్వహించామన్నారు.మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్‌ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా ఆకతయులు మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. షీ టీమ్స్ బృందాలు ద్వారా కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో మహిళ రక్షణ, సైబర్ నెరలపై అవగాహన కల్పిస్తునే ఆకతాయిల పై నిరంతరం షి టీమ్ బృందాలు మఫ్టీలో పర్యవేక్షణ చేస్తున్నాయని, మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదిం చాలని, నేరుగా సంప్రదించలేని వారు 87126 56425 సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీమ్ సిబ్బంది ప్రమీల,వీరయ్య, ప్రియాంక,రవలి, పాల్గొన్నారు.

# షీటీమ్ సిబ్బంది నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలపై సమీక్ష

**సమీక్షించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

సిద్దిపేట: పిల్లల మహిళల రక్షణకు మేమున్నామని భరోసా కల్పించాలి స్కూల్ లలో పనిచేసే ఉపాధ్యాయులకు షీటీమ్ నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి తెలియపరచాలని కమిషనర్ డాక్టర్ బి అనురాధ అన్నారు. మహిళలను పిల్లలను కావాలని ఎవరైనా వేధింపులకు గురిచేస్తే మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆమె అన్నారు. సంబంధిత ఏసీపీలు వారానికి ఒక రోజు షీ టీమ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై మానిటర్ చేయాలని సూచించారు. మహిళలకు, ఆడపిల్లలకు షీ టీమ్ రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలి. స్కూల్ లలో కాలేజీలలో షీటీమ్ ప్రోగ్రాం అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో మరియు పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలి. సంబంధిత స్కూల్ టీచర్లు కూడా స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలి. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ అమ్మాయిల విషయంలో ఏదైనా సంఘటన జరగకముందే సంఘటన జరగకుండా కౌన్సిలింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. అమ్మాయిల మైండ్ సెట్ మారే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. యుక్త వయసులో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తును అంధాకారం లోకి నెట్టేస్తాయి. షీటీమ్ భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఫోక్సో కేస్ స్టడీ లను తెలియపరచి అవగాహన కల్పించాలని సూచించారు. ఈవిటీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రతిరోజు స్కూల్లో కాలేజీలు తదితర ప్రాంతాలలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మహిళల భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హాట్స్పాట్ పరిసర ప్రాంతాలలో షీటీమ్ కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలని మహిళా




ఇన్స్పెక్టర్ దుర్గాకు సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కోమటి చెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, స్కూల్లో కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందు బాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. మైనర్ అబ్బాయిలు అమ్మాయిలు కనబడితే కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచిం చారు. కౌన్సిలింగ్ నిర్వహించే సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకో వాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం హాట్స్పాట్ వద్ద విసిబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్ర మంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసి నితిన్ రెడ్డి, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది,సిద్దిపేట భరోసా సెంటర్, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో నూతన ఎనర్జీ పాలసీ

**- యూనిట్-1 గ్రిడ్ అనుసంధానం**

**- మిగిలినవి మే 2025 నాటికి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

మిర్యాలగూడ: త్వరలోనే నూతన ఎనర్జీ పాలసీని ప్రవేశపెట్టబోతున్నామని, ఇందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్ నిష్ణాతులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలందరి ప్రజాభిప్రాయ సేకరణ తీసుకొని



అసెంబ్లీలో చర్చించిన తర్వాత పాలసీని ప్రకటించ నున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో యూనిట్-1 సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మే 2025 నాటికి యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ ద్వారా పూర్తిస్థాయిలో 4 వేల మెగావాట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పవర్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ఉత్పాదన చేపడుతున్నామని, 2028-29 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 22,488 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉండవచ్చని అంచనాలను రూపొందించామన్నారు. ఇది 2034-35 నాటికి 31,309 మెగావాట్ల డిమాండ్‌కు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసినట్టు తెలిపారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో ప్రవేశపెట్టనున్నామని, ఇందుకు తగ్గట్టుగా విద్యుత్ ఉత్పాదన చేపట్టి రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచుతామని చెప్పారు. ఇందులో భాగంగా సంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక రూపొందిస్తున్నట్టు తెలిపారు. థర్మల్, సోలార్, హైడ్రో, పంప్ ఎనర్జీ వంటి రకరకాల విద్యుత్ ఉత్పాదనలు చేపట్టనున్నట్టు చెప్పారు. అంతకుముందు డిప్యూటీ సీఎం, మంత్రులు.. దామరచర్ల వద్ద యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు అందించే ర్యాకుల రైల్వే వ్యాగన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, వైటీపీఎస్ చైర్మెన్ సందీప్‌కుమార్ సుల్తానియా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్రపవార్, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్‌రెడ్డి, వైటీపీఎస్ టెక్నికల్ డైరెక్టర్ అజరు, ప్రాజెక్టు డైరెక్టర్ సచ్చిదానంద, చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య, టీపీసీ సీఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా ఎన్నికలు.. కీ రోల్ లో నేటివ్ ఇండియన్స్

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్ష ఎన్నికలకు మరో 3 రోజులే గడువు ఉంది. నంవంబర్‌లోకి ఎంటర్ అయ్యాం. దీంతో అగ్రరాజ్యం ఓటర్లు ఎన్నికల మూడ్‌లోకి వెళ్లారు. ఎవరికి ఓటేయాలో డిసైడ్ అవుతున్నారు. తమ అధినేత ఎవరు కావాలో నిర్ణయం తీసుకుంటున్నారు.

అమెరికా ఓటర్లు తమ అధినేతను నిర్ణయం తీసుకునే పనిలో నిమగ్నం అయ్యారు. నవంబర్ 5న నిర్వహించే పోలింగ్‌లో తమ తీర్పును వెల్లడించేందుకు సిద్ధమవుతున్నారు. ఇకప్రపంచ దేశాలు కూడా అగ్రరాజ్యాధినేత ఎవవుతారు.. తమకు ఎవరు అయితే లాభం.. ఎవరు అయితే నష్టం అని లెక్కలు వేసుకుంటున్నాయి. యావత్ ప్రపంచమంతా ఇప్పుడు అమెరికా వైపే చూస్తోంది. ఇందుకు కారణం లేకపోలేదు. ప్రపంచంలో ఉన్న మెజారిటీ దేశాలు అమెరికాపై ఆధారపడినవే. అందుకే అమెరికాకు జలుబు చేస్తే.. ప్రపంచానికి జ్వరం వస్తుందని చాలా మంది చెబుతుంటారు. ఈ ప్రభావం నుంచి బయటపడాలని ప్రయత్నాలు చేస్తున్నా.. బయటపడలేకపోతున్నాయి. అందుకే అధ్యక్ష ఎన్నిల ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. ఇక భారతీయులు ఈసారి అమెరికా ఎన్నికల్లో ఎక్కువగా ఇన్‌వాల్వ్ అవుతున్నారు. ఎందుకంటే.. భారతీయుల భవితవ్యం నూతన అధినేతపైనే ఆధారపడి ఉంటుంది. ఎన్నికల్లో భారతీయుల ఓట్లు కీలకం కానున్నాయి. అందుకే తమ భవితవ్యాన్ని నిర్ణయించుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. భారత వ్యతిరేకి ఎగిలిస్తే భారతీయుల అమెరికా కల చెదురుతుంది. అనుకూలమైన నేత గెలిస్తే అవకాశాలు పెరుగతాయి. ఎన్నికల రేసులో ఉన్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తునర్న వ్యూహాలు పూర్తిగా భారతీయ రాజకీయాలను తలపిస్తున్నాయి.రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఈసారి ఎన్నికల్లో ఎక్కువగా భారత ప్రధాని నరేంద్ర మోదీని ఫాలో అవుతున్నారు. ఇటీవల ట్రంప్ పూర్తి గార్బేజ్ కలెక్షన్స్ చేసేవారి యూనిఫాంలో ప్రచారం చేశారు. కమలా హారిస్‌కు ఓటు వేస్తే చెత్త తప్ప ఏమీ ఉండదని ఇలా ప్రచారం చేశారు. దీనిని చూస్తే.. చాలా మందికి మోదీ గుర్తుకువచ్చారు. భారత్‌లో మోదీ కాంగ్రెస్‌ను ఇలాగే కార్నర్ చేశారు. మొదట చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. చాయ్ అమ్ముకునేవారితో మాట్లాడారు. తర్వాత పారిశుధ్య కార్మికుల పాదాలు కడిగారు. సత్కారాలుచేశారు. ఇలా అనేక స్ట్రాటీజీలు మోదీకి కలిసి వచ్చాయి. ఇప్పుడు ట్రంప్ కూడా ఇదే ఫాలో అవుతున్నారు.ఇక అమెరికా ఎన్నికల్లోనూ ట్రంప్ ఓటుకు నోటును పరిచయం చేస్తున్నారు. ఓటుకు నోటు అనేది దశాబ్దకాలంగా భారత్‌లో బాగా పెరిగింది. ఓటర్లు నేరుగా ఓటేస్తే ఎంత ఇస్తావని అడుగుతున్నారు. తమకు డబ్బులు ఇవ్వలేదని ఆందోళనలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా తెలంగాణలో ఈ సంస్కృతి బాగా పెరిగింది. ఎన్నిక ఏదైనా డబ్బులే నడిపిస్తున్నాయి. ఇప్పుడు అమెరికాలో కూడా ఓటుకు నోటు సంస్కృతి వస్తోంది. ట్రంప్‌కు మద్దతు ఇస్తున్న ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నారు. నేరుగా డబ్బులు ఇవ్వకుండా ఓటు వేసేలా మోటివేట్ చేసేందుకు ఓ పిటిషన్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రోజుకు ఒకరు చొప్పున మిలియన్ డాలర్లు ఆఫర్ చేశారు. ఇస్తున్నారు కూడా. ఇది రాజ్యాంగ విరుద్ధమని అమెరిక ప్రభుత్వం విచారణ చేపట్టింది. మస్క్ ఓటుకు నోటు మాత్రమే కాదు.. ట్విట్టర్‌ను ఉపయోగించి ప్రజలను ప్రభావితం చేస్తున్నారు. ఇండియా తరహాలో ఓటరు జాబితాలో తేడాలు.. బ్యాలెట్ బాక్సులు అంటూ ఆరోపణలు చేస్తున్నారు.అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భారతీయ మూలాలున్న ఓటర్లు తక్కువేం కాదు. మొత్తం ఓటర్లలో 6 శాతం భారతీయ అమెరికన్ ఓటర్లు ఉన్నారు. అందుకే ప్రచారంలో అభ్యర్థులు భారతీయులను విస్మరించలేని పరిస్థితి. ప్రధానంగా స్వింగ్ స్టేట్స్‌లో భారతీయుల ప్రభావం ఎక్కువ. ఇక్కడ గెలిచిన నేతలే అమెరికా అధ్యక్షులు అవుతారన్న సెంటిమెంట్ ఉంది. దీంతో భారతీయులకు అభ్యర్థులు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇక పోటీలో ఉన్న కమలా హారిస్ భారతీయ మూలాలు ఉన్న నేత. ట్రంప్ భారత్‌తో బలమైన బంధం కోరుకుంటున్న నేత. ఈ నేపథ్యంలో భారతీయులు ఎటు మొగ్గుచూపుతారన్నది కీలకంగా మారనుంది. భారతీయ మూలాలు ఉన్న నేత అధ్యక్షురాలు కావాలని చాలా మంది భారతీయులు కోరుకుంటున్నారు. ఇక కొందరు ట్రంప్‌వైపు మొగ్గు చూపుతున్నారు. గతంలో అమెరికా హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్‌కు ఎన్నికైన తొలి భారత సంతతి మహిళగా ప్రమీలా జయపాల్ కేరళ నుంచి వెళ్లారు. 2016లో హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్‌కు ఎన్నికలయ్యారు. అమెరికా సెనెటర్‌గా ఎన్నికైన తొలి భారత సంతతి అమెరికన్‌గా కమలా హారిస్ రికార్డుకు ఎక్కారు. అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే.. ఆమె భారత సంతతి తొలి అధ్యక్షురాలు, అమెరికాకు తొలి మహిళా అధ్యక్షురాలిగా చరిత్రకెక్కుతారు.ఇక అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలిస్తే భారతీయులకు ఏంటి అన్న లెక్కలు వేస్తున్నారు. ట్రంప్ మొదటిసారి అధ్యక్ష పదవికి పోటీ చేసినప్పుడు అమెరికా భావజాలం విస్తృతం చేశారు. ఆయనది బీజేపీ తరహా రాజకీయం. మెజారిటీ ప్రజలను మైనారిటీలపైకి రెచ్చగొట్టి విజయం సాధించారు. ఇప్పుడు కూడా అదే తరహా ప్రచారం చేస్తున్నారు. అమెరికా ఫస్ట్.. అదర్స్ నెక్ట్స్ అన్నట్లు ప్రచారం చేస్తున్నారు. ఇక కమలా ప్రచారం హుందాగా ఉంది. భారతీయ వాసనలు ఉండడంతో సగటు అమెరికన్ కోరుకునే హుందాతనం ఆమెలో కనిపిస్తోంది. అగ్రరాజ్య గౌరవం నిలబెట్టాలన్న తీరు ఆమెలో కనిపిస్తోంది.ఇదిలా ఉంటే.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓట్లు ఎక్కువ వచ్చినా ఓడిపోయే అవకాశం ఉంటుంది. జార్జిబుష్ జూనియర్ మొదటిసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు ఆయన కంటె డెమొక్రటిక్ పార్టీ అబ్యర్థికి ఎక్కువ ఓట్లు వచ్చాయి. కానీ జార్జిబుష్ జూనియర్ గెలిచాడు. ఎందుకంటే.. అమెరికా ఎన్నికల ప్రక్రియ భిన్నంగా ఉంటుంది. 50 రాస్ట్రాల్లో ఆధిక్యత సాధించడమే కీలకం. ఎక్కువ రాస్ట్రాల్లో మెజారిటీ సాధించడం కీలకం. మొదటి నుంచిర రిపబ్లికన్లు, డెమొక్రాట్ల మధ్య రాస్ట్రాల వారీగా పోరు సాగుతోంది. కొన్ని రాస్ట్రాలు డెమొక్రాట్లకు, కొన్ని రాష్ట్రాలు రిపబ్లికన్లకు మద్దతు ఇస్తున్నాయి. స్వింగ్ స్టేట్స్ మాత్రం ఎటూ తేల్చడం లేదు. అందుకే ప్రతీ ఎన్నికల్లో ఏడు రాస్ట్రాలు కీలకం అవుతున్నారు

# తిలక్‌కు ఛాన్స్.. 4గురిపై వేటు- సౌతాఫ్రికాతో ఆడే తొలి టీ20 జట్టు ఇదే!

స్వదేశంలో టెస్టు సిరీస్‌ను 0-3తో కోల్పోయిన టీమిండియా మరో సిరీస్‌కు సిద్ధమైంది. దక్షిణాఫ్రికాలో దక్షిణాఫ్రికాతో నాలుగు టీ20ల సిరీస్ ఆడనుంది. నవంబర్ 8 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. న్యూజిలాండ్ చేతిలో ఘోరపరాభవాన్ని చవిచూసిన రోహిత్ సేనలోని ఏ ఆటగాడు దక్షిణాఫ్రికా పర్యటనలో ఆడట్లేదు. సూర్యకుమార్ సారథ్యంలో యువ బృందం సఫారీలతో తలపడనుంది.



శ్రీలంక పర్యటనతో టీమిండియా టీ20 కెప్టెన్సీ బాధ్యతలను పూర్తిస్థాయిలో అందుకున్నప్పటి నుంచి సూర్యకుమార్‌కు సారథిగా అజేయ రికార్డు ఉంది. శ్రీలంక సిరీస్‌ను, ఆ తర్వాత స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను సూర్యసేన క్లీన్ స్వీప్ చేసింది. ఇక దక్షిణాఫ్రికాపై ఓవరాల్‌గా భారత్‌కు మెరుగైన రికార్డు ఉంది. ఇరు జట్లు ఇప్పటివరకు 27 మ్యాచ్‌లు ఆడగా టీమిండియా 15 మ్యాచ్‌ల్లో, సఫారీలు 11 పోరుల్లో గెలిచాయి. పొట్టి ఫార్మాట్‌లో చివరిసారి టీ20 వరల్డ్ కప్‌లో భారత్- దక్షిణాఫ్రికా తలపడ్డాయి. ఆ తర్వాత ఇరు జట్లు పోటీపడటం ఇదే ప్రథమం. అయితే దర్బన్ వేదికగా జరగనున్న తొలి టీ20లో భారత జట్టు తుదికూర్పుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కీలక ప్లేయర్లు ఆస్ట్రేలియా పర్యటనకు, గాయాల కారణంగా దూరమవ్వడంతో అనుభవంలేని యువకుల్లో ఎవరికి చోటు దక్కుతుందని ఉత్కంఠ మొదలైంది. కాగా, కెప్టెన్ సూర్య- కోచ్ వీవీఎస్ లక్ష్మణ్ వినూత్న ప్రయోగాలకు ప్రయత్నించకుండా కోర్ టీమ్‌ను కొనసాగిస్తూ యువ ప్లేయర్లకు ఛాన్స్ ఇవ్వాలని భావిస్తున్నారు.

ఈ క్రమంలో ఆర్సీబీ స్టార్ ప్లేయర్ యశ్ దయాల్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయనున్నాడు. యశ్ దయాల్‌ను ఆర్సీబీ రిటైన్ చేసుకున్న విషయం తెలిసిందే. తెలుగు కుర్రాడు తిలక్ వర్మ 10 నెలల తర్వాత తిరిగి తుదిజట్టులో చోటు దక్కించుకోనున్నాడు. బంగ్లాదేశ్ టీ20 సిరీస్‌లో ఓపెనింగ్ జోడీగా హిట్ అయిన అభిషేక్-సంజు శాంసన్ ద్వయం సౌతాఫ్రికా పర్యటనలోనూ కలిసి ఇన్నింగ్స్ ఆరంభించనుంది.

హార్దిక్, అక్షర్ పటేల్ ఆల్‌రౌండర్లుగా తుదిజట్టులో కొనసాగనున్నారు. అయితే ఇద్దరు స్పిన్నర్లతోనే బరిలోకి దిగాలని టీమిండియా మేనేజ్మెంట్ భావిస్తే వరుణ్ చక్రవర్తికి బదులుగా రమణ్‌దీప్ సింగ్ అరంగేట్రం చేసే అవకాశం ఉంది. అక్షర్‌తో రవి బిష్ణోయ్ స్పిన్ బాధ్యతలు చూసుకోనున్నాడు. పేస్ బాధ్యతలను అర్షదీప్, యశ్‌లతో పాటు హార్దిక్ మోయనున్నాడు.

సౌతాఫ్రికాతో తొలి టీ20కి భారత తుది జట్టు (అంచనా)

అభిషేక్ వర్మ, సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, రింకూ సింగ్, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, యశ్ దయాల్

భారత జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్, రింకూ సింగ్, తిలక్ వర్మ, జితేశ్ శర్మ, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, రమన్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, విజయ్‌కుమార్ వైశాక్, అవేశ్ ఖాన్, యశ్ దయాల్.

# ఈ ఆటగాడికి మెగా వేలంలో రూ. 50 కోట్లు వస్తాయి..!

ఐపీఎల్ 2025 మెగా వేలంలో భారత వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ కోట్లను కొల్లగొట్టనున్నాడు. ఐపీఎల్ 2025 కోసం ఢిల్లీ క్యాపిటల్స్ రిటైన్ చేసిన ఆటగాళ్లలో రిషబ్ పంత్ లేదు.



డబ్బుల విషయంలో ఢిల్లీ ఫ్రాంచైజీ యజమాని, పంత్ మధ్య ఎటువంటి ఒప్పందం జరగలేదని.. ఈ క్రమంలోనే పంత్‌ను ఢిల్లీ విడుదల చేసిందని చెబుతున్నారు. దీంతో.. వచ్చే సీజన్‌లో పంత్ కొత్త జట్టుకు ఆడబోతున్నాడు.. అతను ఏ జట్టుకు ఆడుతాడన్నది మెగా వేలంలో డిసైడ్ కానుంది.

వేలంలో పంత్‌కు రూ.50 కోట్లు లభించవచ్చు:

న్యూజిలాండ్‌తో జరిగిన ముంబై టెస్టు మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కష్టతరమైన పిచ్‌పై రిషబ్ పంత్ బ్యాటింగ్ చేసిన తీరుపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ ప్రశంసలు కురిపించాడు. 'క్లిష్ట పరిస్థితుల్లో వేగంగా పరుగులు చేయడం అంత సులభం కాదు. కివీస్ బౌలింగ్ దాడిని ధీటుగా ఎదుర్కొని జట్టుకు ముందు నుంచి పోరాడాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్‌కు అత్యంత ప్రతిభ, నైపుణ్యం ఉంది. అతను ఐపీఎల్ 2025 వేలంలో రూ. 50 కోట్లు పొందగలడని బాసిత్ అలీ అభిప్రాయపడ్డాడు. రిషబ్ పంత్ తొలి ఇన్నింగ్స్‌లో 60 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 64 పరుగులు చేశాడు. పంత్ రూ. 25 కోట్లు పలుకుతాడని సోషల్ మీడియాలో ప్రచారం అవుతుంది.. కానీ రూ. 50 కోట్లకు కొనాలి అని తన అభిప్రాయం అని చెప్పాడు. 'రిషబ్ పంత్ షాట్ ఎంపికలో చాలా తెలివైనవాడు.. అతను బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో షాట్లు ఆడకూడదని అతనికి తెలుసు. న్యూజిలాండ్‌తో సిరిన్‌లో పంత్ లాగా మరే ఇండియా బ్యాట్స్‌మెన్ ఆడలేకపోయారు.'అని బాసిత్ అలీ తెలిపాడు.

# అయ్యర్ కావాలనే బయటకు వచ్చాడా.. పెద్ద ప్లానింగే ఇది

ఐపీఎల్ ట్రోఫీ గెలవడం అంత ఈజీ కాదు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ వంటి టీమ్స్ ఇప్పటివరకు ఒక్కసారి కూడా టైటిల్‌ను ముద్దాడలేదు.



చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ లాంటి బడా జట్లను దాటి ఛాంపియన్‌గా నిలవడం మాములు విషయం కాదు. కానీ శ్రేయస్ అయ్యర్ మాత్రం అది సాధ్యమేనని నిరూపించాడు. అతడి సారథ్యంలో ఈ ఏడాది ఐపీఎల్ విన్నర్‌గా నిలిచింది కోల్‌కతా నైట్ రైడర్స్. ఫస్ట్ మ్యాచ్ నుంచి ఫైనల్ ఫైట్ వరకు టీమ్‌ను అద్భుతంగా నడిపించి విజేతగా నిలబెట్టాడు అయ్యర్. అలాంటోడ్ని కేకేఆర్ రీటెయిన్ చేసుకోకవడం అందర్నీ విస్మయానికి గురిచేసింది. అతడ్ని ఎలా వదులుకున్నారని షాక్ అవుతున్నారు. అయితే కేకేఆర్ నుంచి అయ్యర్ కావాలనే బయటకు వచ్చాడని తెలుస్తోంది.

తప్పు ఎవరిది?

సాధారణంగా మంచి ప్లేయర్లను ఏ ఫ్రాంచైజీ కూడా వదులుకోదు. అందునా టీమ్‌ను ఛాంపియన్ చేసిన కెప్టెన్‌ను రిలీజ్ చేయాలని ఎవరూ అనుకోరు. కానీ అయ్యర్‌ను కేకేఆర్ రీటెయిన్ చేసుకోకపోవడం షాకింగ్‌గా మారింది. మంచి కెప్టెన్, స్టార్ బ్యాటర్, టీమ్‌కు కప్పు అందించినోడ్ని ఎందుకు వదులుకున్నారంటూ అటు అభిమానుల నుంచి ఇటు ఆడియెన్స్, ఎక్స్‌పర్ట్స్ వరకు అంతా కోల్‌కతా యాజమాన్యం మీద విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే వాళ్ల తప్పేమీ లేదు.. ఇది అయ్యర్ తీసుకున్న డెసిషన్ అని క్లారిటీ వచ్చేసింది. అతడి లెక్క మరోలా ఉందని కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ బయటపెట్టారు.

డబ్బుల కోసమే..

డబ్బుల కోసమే అయ్యర్ తమ టీమ్‌ను విడిచి వెళ్లాడని వెంకీ మైసూర్ అన్నారు. రిటెన్షన్ లిస్ట్‌లో అతడికి ఫస్ట్ ప్రియారిటీ ఇచ్చామని, అతడు తమ కెప్టెన్ అని చెప్పిన కేకేఆర్ సీఈవో.. శ్రేయస్‌ను కొనసాగించాలనుకున్నామని తెలిపాడు. కానీ వేలంలో తన విలువ, ఎంత డబ్బు పలుకుతాననేది అతడు పరీక్షించుకోవాలని అనుకున్నాడని స్పష్టం చేశాడు. దీంతో అయ్యర్ కావాలనే బయటకు వచ్చాడని, డబ్బుల కోసమే అతడు ఫ్రాంచైజీని వీడాలని నిర్ణయించుకున్నాడని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు. కెప్టెన్‌గా ఒక్క కప్పు గెలిచినందుకు ఇలా చేయడం సరికాదని చురకలు అంటిస్తున్నారు.

సెగ తగలడం పక్కా!

పిలిచి కెప్టెన్సీ ఇచ్చి ఎంకరేజ్ చేసిన జట్టును ఇలా వదిలి వెళ్లిపోవడం కరెక్ట్ కాదని అయ్యర్ మీద కేకేఆర్ అభిమానులు సీరియస్ అవుతున్నారు. మరోవైపు టీమ్‌లో కంటిన్యూ అయ్యేందుకు శ్రేయస్ ఏకంగా రూ.30 కోట్లు డిమాండ్ చేశాడని, ఇది వర్కౌట్ కాకపోవడంతో బయటకు వచ్చేశాడని ఊహాగానాలు వస్తున్నాయి. అతడు మళ్లీ ఢిల్లీ క్యాపిటల్స్‌కు వెళ్లడం ఖాయమని.. ఆ టీమ్‌తో మంతనాలు కూడా జరుపుతున్నాడని పుకార్లు వినిపిస్తున్నాయి. అయ్యర్ ఏ టీమ్‌కు వెళ్తాడో తెలియదు గానీ ఈ సీజన్‌లో హార్దిక్ పాండ్యాకు జరిగినట్లు వచ్చే సీజన్‌లో కేకేఆర్ ఫ్యాన్స్ నుంచి శ్రేయస్‌కు విమర్శల సెగ తగలడం ఖాయంగా కనిపిస్తోంది.

# రోహిత్ శర్మ తర్వాత అతడే టీమిండియా కెప్టెన్

టెస్టుల్లో టీమిండియా ప్రదర్శన ఆందోళన కలిగిస్తోంది. స్వదేశంలో న్యూజిలాండ్ తో జరిగిన మూడు మ్యాచ్‌లు సిరీస్‌లో మూడింట్లోనూ ఓటమి చెందారు. స్వదేశంలో మూడు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో వైట్ వాష్‌కు గురికావడం భారత్‌కు ఇదే తొలిసారి. దీంతో ఫ్యాన్స్ ఆందోళనకు గురవుతున్నారు. సీనియర్లు అయిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఉన్నప్పుడే పరిస్థితి ఇలా ఉంటే.. వాళ్లిద్దరు రిటైర్ అయ్యాక ఏం జరుగుతుందో అని టెన్షన్ పడుతున్నారు. ముఖ్యంగా టెస్టుల్లో రోహిత్ తర్వాత జట్టును నడిపించే నాయకుడు ఎవరు? అనే చర్చ నెట్టింట్లో జరుగుతోంది. దీంతో టెస్టుల్లో రోహిత్ తర్వాత పగ్గాలు తీసుకోబోయే కెప్టెన్‌పై మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ స్పందించారు. ఇటీవల ఆయన ఓ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ అంశంపై మాట్లాడారు. ప్రస్తుతం జట్టులో కేవలం రిషబ్ పంత్ మాత్రమే రోహిత్ శర్మ తర్వాత కెప్టెన్ అయ్యేందుకు అర్హుడు. కెప్టెన్సీకి అతడు న్యాయం చేయగలడు.

# కీపింగ్‌లో ధోనీ స్థానాన్ని రీప్లేస్ చేసిన ఆటగాడు క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు

భారత వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ వృద్ధిమాన్ సాహా అన్ని రకాల క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. ప్రస్తుతం జరుగుతున్న రంజీ ట్రోఫీ సీజన్ తనకు చివరిదని ప్రకటించాడు.



నలభై సంవత్సరాల సాహా టెస్టుల్లో బెస్ట్ వికెట్ కీపర్‌గా ప్రశంసలు అందుకున్నాడు. ఇంటర్నేషనల్ క్రికెట్‌లో ఆడింది తక్కువే అయినా.. తన ఆటతీరుతో అందరి హృదయాలను గెలుచుకున్నాడు. సోషల్ మీడియా వేదికగా క్రికెట్‌కు రిటైర్‌మెంట్ చెబుతున్నట్టు ప్రకటించాడు. క్రికెట్‌లో అద్భుతమైన ప్రయాణానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ సాహ కృతజ్ఞతలు తెలిపాడు. సాహా భారత్ తరపున 40 టెస్టులు ఆడాడు. మూడు సెంచరీల సాయంతో 29.41 సగటుతో 1353 పరుగులు చేశాడు. ఎంఎస్ ధోనీ రిటైర్‌మెంట్ అనంతరం కీపర్‌గా సేవలందించాడు.

సాహా టెస్టు క్రికెట్‌లో 3 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలు చేశాడు. టీమిండియాలో అత్యుత్తమ వికెట్ కీపింగ్ స్కిల్స్ కలిగిన ఆటగాడిగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్నాడు. 2008 నుంచి ఐపీఎల్ ప్రతి సీజన్‌లో సాహ పాల్గొన్నాడు. లీగ్‌లో అతను 170 మ్యాచ్‌లలో 127.57 స్ట్రైక్ రేట్‌తో 2,934 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 13 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇది కాకుండా అతను భారత్ తరపున 9 వన్డేలు కూడా ఆడాడు. అందులో 13.67 సగటుతో 41 పరుగులు చేశాడు.

ధోని, రిషబ్ పంత్‌లతో కలిసి టీమిండియా కీపింగ్ బాధ్యతలు నిర్వహించాడు. చివరిసారిగా వృద్ధిమాన్ సాహా 2021లో న్యూజిలాండ్‌తో టెస్టు మ్యాచ్ ఆడాడు. హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ, టీమ్ మేనేజ్‌మెంట్ పంత్‌కి బ్యాకప్‌గా కేఎస్ భరత్‌పై దృష్టి సారించి సాహాను జట్టు నుంచి తొలగించాలని నిర్ణయించుకుంది. క్రికెట్‌లో చిరస్మరణీయ ప్రయాణం తర్వాత ఈ రంజీ సీజన్ తనకు చివరిదని.. బెంగాల్‌కు ప్రాతినిధ్యం వహించడం గౌరవంగా ఉందన్నారు. తనకు మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపాడు. మెగా వేలంలో తన పేరు నమోదు చేసుకోని సాహా రంజీ ట్రోఫీలో బెంగాల్ తరపున ఆడటం ఖాయమని అనుకున్నారు. ఇటీవల విడుదల చేసిన రిటెన్షన్ జాబితాలో గుజరాత్ టైటాన్స్ అతడిని నిలబెట్టుకోలేదు. సాహా కూడా మెగా వేలంలోకి వచ్చేందుకు పేరు నమోదు చేసుకోలేదు. ఎంఎస్ ధోని రిటైర్మెంట్ తర్వాత సాహా టెస్ట్ క్రికెట్‌లో భారత వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా ఉన్నాడు. టెస్టుల్లో భారత వికెట్ కీపర్లు సాధించిన సెంచరీల విషయంలో ధోనీ, రిషబ్ పంత్ తర్వాత సాహా మూడో స్థానంలో నిలిచాడు.

ఫస్ట్ క్లాస్ క్రికెట్లో బెంగాల్‌కు 15 సంవత్సరాలు ప్రాతినిధ్యం వహించాడు. సీనియర్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ అధికారితో వివాదం కారణంగా సాహా తాత్కాలికంగా బెంగాల్ టీమ్‌ను వదిలి వెళ్లాల్సి వచ్చింది. రెండేళ్లు త్రిపుర తరపున ఆడాడు. గత సీజన్‌లో మళ్లీ బెంగాల్ జట్టులో చేరాడు. మాజీ బీసీసీఐ చైర్మన్ సౌరవ్ గంగూలీ చొరవతో చివరి సీజన్ కోసం బెంగాల్ జట్టులోకి తిరిగి వచ్చాడు.

# చరిత్ర సృష్టించిన ఆస్ట్రేలియా

పాకిస్తాన్‌తో వన్డే సిరీస్‌ను ఆస్ట్రేలియా విజయంతో ఆరంభించింది. మెల్‌బోర్న్ వేదికగా సోమవారం జరిగిన తొలి మ్యాచ్‌లో రెండు వికెట్ల తేడాతో గెలిచింది.



పాకిస్తాన్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేసినా.. ఆసీస్ గెలుపు కోసం కష్టపడాల్సి వచ్చింది.

చరిత్ర సృష్టించిన ఆస్ట్రేలియా

పాక్ విధించిన స్వల్ప లక్ష్యాన్ని(204) ఛేదించే క్రమంలో 167 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన దశలో ప్యాట్ కమిన్స్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. ఓవర్ ఓవర్‌కు ఉత్కంఠ రేపిన ఈ మ్యాచ్‌లో ఆఖరి వరకు అజేయంగా జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఇక ఈ గెలుపుతో ఆసీస్ చరిత్ర సృష్టించింది.

వన్డే ఫార్మాట్లో పాకిస్తాన్‌తో ఆడిన తక్కువ మ్యాచ్‌లలోనే.. ఎక్కువ విజయాలు సాధించిన జట్టుగా నిలిచింది. ఓవరాల్‌గా ఇప్పటి వరకు పాక్‌తో 109 మ్యాచ్‌లు ఆడిన కంగారూ జట్టు 71 మ్యాచ్‌లలో జయభేరి మోగించింది. ఇక ఈ జాబితాలో వెస్టిండీస్ రెండోస్థానంలో ఉంది. ఆసీస్‌తో సమానంగా 71సార్లు పాక్‌పై గెలుపొందినప్పటికీ.. మ్యాచ్‌ల పరంగా ఆసీస్ కంటే వెనుకబడింది.

రిజ్వాన్‌కు కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే ఓటమి

కాగా మూడు వన్డే, మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు పాకిస్తాన్ జట్టు ఆసీస్ పర్యటనకు వెళ్లింది. ఇందులో భాగంగా సోమవారం(నవంబరు 4) ఇరు జట్ల మధ్య తొలి వన్డే జరిగింది. పాక్ వన్డే, టీ20 జట్ల కెప్టెన్‌గా వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్‌కు ఇదే తొలి మ్యాచ్.

ఇక మెల్‌బోర్న్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు తొలుత బౌలింగ్ చేసింది. మిచెల్ స్టార్క్ మూడు వికెట్లతో రాణించగా.. కమిన్స్ రెండు, ఆడం జంపా రెండు, లబుషేన్, సీన్ అబాట్ ఒక్కో వికెట్ తీశారు. ఈ క్రమంలో పాక్ 46.4 ఓవర్లలో కేవలం 203 పరుగులే చేసింది.

నసీం షా బ్యాట్ ఝులిపించినా

పాక్ ఇన్నింగ్స్‌లో రిజ్వాన్ 44 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా.. టెయిలెండర్ నసీం షా 40 రన్స్‌తో రాణించాడు. ఇక లక్ష్య ఛేదనలో ఆరంభం నుంచే తడబడ్డ ఆతిథ్య ఆసీస్ కమిన్స్ ఆఖరి వరకు పట్టుదలగా నిలబడంతో 33.3 ఓవర్లలో పనిపూర్తి చేసింది.

పాక్‌పై రెండు వికెట్ల తేడాతో గెలుపొందింది. స్టార్క్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. ఓపెనర్లు షఫీక్(12), సయీమ్ ఆయుబ్(1) సహా 19 బంతుల్లోనే 24 రన్స్ చేసిన షాహిన్ అఫ్రిదిని అవుట్ చేసి పాక్ బ్యాటింగ్ ఆర్డర్‌ను అతడు దెబ్బకొట్టాడు.

పాకిస్తాన్‌పై వన్డేల్లో అత్యధిక విజయాలు సాధించిన జట్లు

ఆస్ట్రేలియా- 71 (109 మ్యాచ్‌లు)

వెస్టిండీస్- 71 (137 మ్యాచ్‌లు)

శ్రీలంక- 59 (157 మ్యాచ్‌లు)

ఇంగ్లండ్- 57 (92 మ్యాచ్‌లు)

ఇండియా- 57 (135 మ్యాచ్‌లు)

ఆసీస్ వర్సెస్ పాక్ తొలి వన్డే - ప్లేయింగ్ ఎలెవన్

ఆస్ట్రేలియా

మాథ్యూ షార్ట్, జేక్ ఫ్రేజర్-మెగర్క్, స్టీవ్ స్మిత్, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), మార్నస్ లబుషేన్, గ్లెన్ మాక్స్‌వెల్, ఆరోన్ హార్డీ, ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), సీన్ అబాట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.

పాకిస్తాన్

అబ్దుల్లా షఫీక్, సయీమ్ అయూబ్, బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ (కెప్టెన్, వికెట్ కీపర్), కమ్రాన్ గులాం, ఆఘా సల్మాన్, ఇర్ఫాన్ ఖాన్, షాహిన్ అఫ్రిది, నసీం షా, హారిస్ రవూఫ్, మహ్మద్ హస్నైన్.

# ఓడిపోయే మ్యాచ్‌ను గెలిపించిన సన్‌రైజర్స్ కెప్టెన్!

సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్, ఆస్ట్రేలియా సారథి ప్యాట్ కమిన్స్ మరోసారి సంచలన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో అసాధారణ బ్యాటింగ్‌తో ఆసీస్‌కు శుభారంభం అందించాడు.



ఈ సిరీస్‌లో భాగంగా సోమవారం జరిగిన తొలి వన్డేలో ఆస్ట్రేలియా 2 వికెట్ల తేడాతో గెలుపొందింది.

ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో లోయరార్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ప్యాట్ కమిన్స్ 31 బంతుల్లో 4 ఫోర్లతో 32 పరుగులతో అజేయంగా నిలిచి విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 46.4 ఓవర్లలో 203 పరుగులకు కుప్పకూలింది. బాబర్ ఆజామ్(37), మహమ్మద్ రిజ్వాన్(44), నసీమ్ షా(40) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ మూడు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్, ఆడమ్ జంపా రెండేసి వికెట్లు పడగొట్టారు. సీన్ అబాట్, మార్నస్ లబుషేన్ తలో వికెట్ తీసారు.

అనంతరం ఆస్ట్రేలియా 33.3 ఓవర్లలో 8 వికెట్లకు 204 పరుగులు చేసి విజయాన్నందుకుంది. ప్యాట్ కమిన్స్(32 నాటౌట్)తో పాటు స్టీవ్ స్మిత్(44), జోష్ ఇంగ్లీస్(49) టాప్ స్కోరర్లుగా నిలిచారు. పాక్ బౌలర్లలో హ్యారీస్ రౌఫ్ మూడు వికెట్లు తీయగా.. షాహిన్ షా అఫ్రిది రెండు వికెట్లు పడగొట్టాడు. నసీమ్ షా, మహమ్మద్ హస్నైన్ తలో వికెట్ తీసారు.

లక్ష్యఛేధనకు దిగిన ఆసీస్.. పాకిస్థాన్ బౌలర్ల ధాటికి తడబడింది. 185 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి ఓటమి దిశగా సాగింది. ఈ పరిస్థితుల్లో మిచెల్ స్టార్క్‌తో కలిసి ప్యాట్ కమిన్స్ పోరాడాడు. తీవ్ర ఒత్తిడిలో అసాధారణ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. స్ట్రైకింగ్ ఎక్కువగా తీసుకొని విజయానికి కావాల్సిన 19 పరుగులు జోడించి గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశాడు. ప్యాట్ కమిన్స్ సంచలన బ్యాటింగ్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఖుషి అవుతున్నారు.

ఐపీఎల్ 2025 మెగా వేలం నేపథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్యాట్ కమిన్స్‌తో పాటు హెన్రీచ్ క్లాసెన్, అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీష్ కుమార్ రెడ్డిలను రిటైన్ చేసుకున్న విషయం తెలిసిందే. క్లాసెన్‌ను రూ. 23 కోట్లకు అట్టిపెట్టుకున్న సన్‌రైజర్స్ ప్యాట్ కమిన్స్‌ను రూ. 18 కోట్లకు రిటైన్ చేసుకుంది. అభిషేక్ వర్మ, ట్రావిస్ హెడ్‌లను రూ. 14 కోట్లకు తీసుకుంది. నితీష్ కుమార్ రెడ్డిని రూ. 6 కోట్ల అట్టిపెట్టుకుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**